సిటీ మినిష్టరుగారు ఇక్కడ లేరు. ఆయన టఫ్ మినిష్టరుగా కన్పిస్తున్నారు. అయన పూర్వము సోషలిస్ట్. కాంగ్రెసుపార్టీలో చేరిన తరువాత సోషలిజాన్ని మరిచి పోయారు. ప్రజలతో సంబంధము బాగా తగ్గిపోయింది. ఆయన పట్టిన కుందేటికి మూడేకాళ్లు అని దెబ్బలాడతారు. సోషలిస్టులు అంతా కాంగ్రెసు పార్టీలో చేరిన తరువాత ఆ పార్టీ ముందుకు వెడుతుందనుకొంటే వెనుకకు నడుస్తున్నది. ఇక కెపాసిటర్స్ విషయము. ఇతర రాష్ట్రాలలో కెపాసిటర్స్‌ని ఎలక్ట్రిసిటీ బోర్డు సప్లయి చేస్తున్నది. కాని మన రాష్ట్రములో లోన్ బేసిస్‌గా బోర్డు ద్వారా సప్లయి చేయాలంటే కుదరదు. మీరే కొనుక్కోవాలని అంటున్నారు. ఒక్కొక్క కెపాసిటర్ రు.800 నుంచి వుంటుంది. దానిని ప్రతి రైతు ప్రవేశపెట్టాలని అన్నారు. బోగస్ కెపాసిటర్స్ చాల వున్నాయి. బోర్డువారు ఎందుచేత ఈ బోగసు కెపాసిటర్స్‌ని కొనుక్కొనేటట్లు చేస్తున్నారు? బోగస్ కెపాసిటర్స్ చేసే వారితో ఎలక్ట్రిసిటీ బోర్డుకు సంబంధము వున్నదా? బోర్డులో వున్న ఇంజనీర్లకు సంబంధము లేకపోతే ఎందుకు ఈ బోగసు కెపాసిటర్స్ కొనుక్కొనేటట్లు చేస్తున్నారు? అవి వేసుకోగానే మాడిపోతున్నాయి. రైతులు గోల పెడుతున్నారు.

వీటి విషయములో అన్ని పార్టీలవారూ అన్యాయము అంటే ఎందుకు ఒప్పుకోరు? రేపు రిప్లయి యిచ్చేటపుడు అయినా జెన్యుయిన్ కేపాసిటర్స్‌ని బోర్డు సప్లయి చేస్తుంది. రైతులు కొనుక్కోనక్కర్లేదు అని చెప్పాలి. అవి ఇన్‌స్టాల్‌మెంట్ బేసిస్ మీద సప్లయి చేయాలి. అగ్రికల్చరల్ లోడ్ విషయములో కూడ మతలబు పెట్టి రైతులను ఏడిపిస్తున్నారు. అగ్రికల్చరల్ సర్వీస్‌కి పంప్ సెట్టు పెట్టు కొంటే అది అగ్రికల్చరల్ లోడ్ కాదు ఇండస్ట్రియల్ లోడ్ అని అంటున్నారు. అగ్రికల్చరల్ లోడ్‌కి యూనిట్ ఛార్జి 12 పైసలు, ఇండస్ట్రియల్ లోడ్‌కి ఛార్జి 87 పైసలు. ఎన్ని గంటలు ఆడాడు అనేది ఎట్లా కౌంట్ చేస్తారు? అగ్రికల్చరల్ లోడ్‌కి చార్జి చేయాలంటే ఒప్పుకోవడంలేదు. వనస్పతి ఫ్యాక్టరీ వారు రు 60, 70 లక్షలు మింగివేయవచ్చు. గరివిడి ఫెర్రోమాంగనీసు వారు కోట్ల రూపాయలు మింగివేయవచ్చు. పెద్దవారు దొంగ సర్‌క్యూట్స్ పెట్టుకొని మింగవచ్చు. జెన్యుయిన్‌గా రైతు అగ్రికల్చరల్ లోడ్‌గా ట్రీట్ వేయాలంటే అంగీకరించక ఇండస్ట్రియల్ లోడ్ అని అంటున్నారు. అగ్రికల్చరల్ టారిఫ్ వసూలు చేయాలంటే ప్రభుత్వము విన్పించుకోవడంలేదు. కూలీలను మేము రెచ్చగొడుతున్నట్లు చెబుతున్నారు. మేము ఏమీ రెచ్చగొట్టడంలేదు. మిడిల్‌మన్‌ని ఎందుకు పట్టుకొని వ్రేలాడుతారు? రైతులకు యిబ్బంది వున్నపుడు రైతులపైన వున్న భారతమును తీసివేయడానికి ఎందుకు ఆలోచించరు? అందువల్ల కేపాసిటర్స్ విషయములో, అగ్రికల్చరల్ లోడ్ విషయములో మార్పు తీసుకురావాలి. మినిమమ్ గ్యారంటీని రద్దు చేయడానికి ఆలోచిస్తామని గత సమావేశములో మంత్రిగారు చెప్పారు. కాని హైకోర్టు తీర్పు వ్యతిరేకముగా వచ్చేటప్పటికి విరిగిపోయారు. మినిమం గ్యారంటీ వసూలు చేస్తున్నారు. హార్స్‌పవర్‌కి రు. 8లు వడ్డించారు. మినిమమ్ గ్యారంటీ పైన రాయలసీమకు చెందినవారు ముఖ్యమంత్రి గారి వద్దకు డెప్యూటేషను వెళ్లినపుడు ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తామని చెబితే ఈ సోషలిస్టు మినిష్టరుగారు మినిమమ్ గ్యారంటీ తొలగించడానికి వీలులేదు అని అంటున్నారు. మినిమమ్ గ్యారంటీని తొలగించండి. హార్స్‌పవర్‌కి రు. 8 లు వేసినది రు. 1-కు తగ్గించండి. ప్రభుత్వానికి పట్టుదల వుంది కనుక మేము లొంగుతున్నాము. రు. 1-కు తగ్గించండి. ప్రభుత్వానికి ఒక అలవాటు అయిపోయింది. ఇదివరకు యూనిట్ 12 పైసలు వుంటే 35 పైసలకు పెంచారు. రైతులు ఆందోళన చేసినతరువాత 25 పైసలకు తగ్గించామని చెప్పడం జరిగింది. ఒక ప్లాను ప్రకారం ముందు బరువు మోపడమునేద పెట్టుకొన్నారు. ఆందోళన చేసేటప్పటికి తగ్గించామని కొంత తగ్గించడము జరుగుతున్నది. ఎలక్ట్రిసిటీ బోర్డు వారికి ఇది న్యాయము కాదు. మనము ప్రాజక్టులను డెవలప్ చేస్తున్నాము. రైతుల మీద చిన్నచూపు వుంటున్నది. రూరల్ ఎలక్ట్రిఫికేషనుకు వచ్చేటప్పటికి మనము చాల వెనుకపడివున్నాము. ఇప్పుడు 20పాయింట్ల ప్రోగ్రామ్ యుగంలో ఉన్నాము. భవిష్యత్తులో పెంచుతామంటున్నారు. భారతదేశములో మనము ఏడవస్థానమ్ములో వున్నాము. 20,201 గ్రామాలకు 10,605 గ్రామాలు ఎలక్ట్రిఫై చేశాము. అంటే 85 పెర్సంటు కవర్ చేశాము. హార్యానా మొదట, తరువాత తమిళనాడు తరువాత కేరళ, పంజాబు 4వ స్థానములోను, కర్నాటక 6వ స్థానములోను మహారాష్ట్ర 5వ స్థానములోను వుంటే ఆంధ్రప్రదేశ్ 7వ స్థానములో వుంది,

రూరల్ ఎలక్ట్రిఫికేషను కవర్డ్ బై ఎలక్ట్రిసిటీ చూసినపుడు 8వ స్థానములో వున్నాము. గుజరాతుకంటె కూడ వెనుకపడివున్నాము. కర్నాటక, మహారాష్ట్ర, పంజాబు, తమిళనాడు, కేరళ మనము 8వ స్థానములో వున్నాము, పదప్రయోగములో మనం మొదటి స్థానములో వున్నాము. ట్యూబ్ వెల్స్, పంప్ సెట్స్ బ్రహ్మాండముగా యిచ్చామని వ్రాశాము. పేపర్సులో వ్రాశారు. తమిళనాడు ఫస్ట్, మహారాష్ట్ర రెండవస్థానము, మనము 3వ స్థానములోను వున్నాం. మనము ఎక్కువగా ధాన్యాన్ని ఉత్పత్తి చేస్తున్నాము. కేంద్రమునకు సరఫరా చేస్తున్నాము. తమిళనాడును చూసి నేర్చుకోవాలి. మనము మాటిమాటికి టారిఫ్‌ని పెంచుతున్నాము. రైతులను డిస్‌కరేజి చేస్తున్నాము. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలంటే మాటిమాటికి అగ్రికల్చరల్ టారిఫ్‌ని పెంచకూడదు. అగ్రికల్చరల్ అంటే ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఇంటరెస్ట్ లేదు. ఇండస్ట్రీస్ అంటే బాగా ప్రేమ. ప్రభుత్వానికి కూడా అంతే. వారి దృక్పథము మారాలని మనవిచేస్తున్నాను. పెర్ కాపిటా కన్‌సంప్షన్ చూసినపుడు మనము 11వ స్థానములో వున్నాము. రీవల్యూయేషనరీ చేంజి కనుక రాకపోతే రైతులు చాల యిబ్బంది పడతారు. పంత్‌గారి ఉపన్యాసము చూస్తే ఆశాజనకముగా వున్నట్లు కన్పిస్తున్నది. కాని ప్రమాదము కూడ వుంది. రామగుండం థర్మల్ స్టేషను గురించి మన క్లెయిమ్‌కి బలము వున్నప్పటికీ ఎందుచేతనో కేంద్రప్రభుత్వము అలస్యము చేస్తున్నది. నైవేలి వైపుకే దాని దృష్టి వున్నట్లు కనిపిస్తున్నది. రామగుండం థర్మల్ స్టేషను గురించి వారు ప్రయత్నము చేయకపోతే వారికి ఇక్కడ ఎంత మెజారిటీ వున్నప్పటికి, పార్లమెంటు మెంబర్స్ ఎక్కువ మంది వున్నప్పటికి, 20 పాయింట్స్ ప్రోగ్రామ్‌ని అములుచేయడములో ప్రథములుగా వున్నామని చెప్పుకొన్నప్పటికి ప్రజలు వారిని బలపరచరు. కనుక కేంద్రముతో పోరాడే దశకు రావాలి. పట్టులు వినియోగించకోవాలి. మనము కోల్‌ని భారత ప్రభుత్వానికి సప్లయి చేస్తున్నాము. రైస్ సప్లయి చేస్తున్నాము. సెంటరు ఏది చెప్పినా ముందు మనము తల ఊపుతాము. మన ప్రభుత్వము దీనిని సాధించకపోతే ప్రజలు సహించరు. పరిశ్రమల విషయములో మనము అడ్వాన్స్ అవుతున్న వాతావరణం కన్పిస్తున్నది. ఎలక్ట్రిసిటీలేక ముందుకు రాలేకపోతున్నాము. రామగుండం థర్మల్ స్టేషను సంపాదించి ఎలక్ట్రిసిటీ యిస్తే 8 ప్రాంతాలు ముందుకు వెళ్ళడానికి అవకాశము ఏర్పడుతుంది. రైతులలో ఇండస్ట్రియల్ మైండ్ ఏర్పడుతుంది. కనుక దానిని సాధించడానికి గట్టి ప్రయత్నము చేయాలి. రైతులమీద వేసిన అదనపు టారిఫ్‌ని తగ్గించాలని, కెపాసిటర్స్‌ని ఎలక్ట్రిసిటీ బోర్డువారే సప్లయి చేయాలి అని, అగ్రికల్చరల్ లోడ్‌కి ఇండస్ట్రియల్ లోడ్ క్రింద ఛార్జెస్ వసూలు చేయకూడదని, రూరల్ ఎలక్ట్రిఫికేషను స్పీడ్‌గా చేయాలని కోరుతున్నాను. వీటి విషయములో ప్రభుత్వము ముందుకు పోయిననాడు వారి మాటలకు అర్థము వుందని చెబుతూ శలవుతీసుకొంటున్నాను.

( Sri N. Venkatratnam in the Chair )

10-30 a.m. శ్రీ అనంత వెంకటరెడ్డి (అనంతపూర్):—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు, మైనర్ ఇరిగేషన్ మంత్రిగారు, కృష్ణమూర్తినాయుడుగారు, పవర్ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండ్లను బలపరుస్తూ కొన్ని విషయాలు మనవిచేయదలచుకున్నాను.

భాషా రాష్ట్ర నిర్మాణానికి ఆందోళన జరిగిన రోజుల్లోనే కొందరు రాయలసీమ నాయకులు ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి వ్యతిరేకించడం జరిగింది. ఎందుచేతనంటే రాయలసీమ వెనుకబడిన ప్రాంతం, కరువు ప్రాంతం. ఈ వెనుకబడిన ప్రాంతం అభివృద్ధి చెందిన సర్కారు ప్రాంతంలో కలిస్తే ఇంకా వెనుకబడుతుందనే భయంతో వారు ఆనాడు వ్యతిరేకించడం జరిగింది. అప్పటి సర్కారు ప్రాంత నాయకులు పట్టాభిగారు, ప్రకాశంగారు మొదలైనవారు రాయలసీమ నాయకులు కల్లూరి సుబ్బారావుగారు, రామాచారిగారు మద్రాసులో శ్రీబాగ్ పాక్ట్ చేసుకోవడం జరిగింది. దానిప్రకారం తుంగభద్ర, కృష్ణ పెన్న నదుల నీటి వినియోగంలో రాయలసీమకు హెచ్చు ప్రాధాన్యం ఇవ్వడానికి, కోస్తా జిల్లాల స్థాయి అందుకునేవరకూ ఇక్కడ ప్రాజెక్టుల నిర్మాణంలో 15 సంవత్సరాలపాటు అవసరమైతే ఇంకా హెచ్చు కాలం రాయలసీమకు తోడ్పడాలని అంగీకరించబడింది. అందువల్ల రాయలసీమ నాయకులు శ్రీ బాగ్ పాక్ట్ వల్ల తమకు న్యాయం జరుగుతుందని ఆశించడం జరిగింది. మద్రాసు ప్రభుత్వం 49—50 సంవత్సరంలో కృష్ణా పెన్నార్ ప్రాజెక్టుకు నివేదిక తయారుచేసి దానిని చేపట్టాలనీ నిర్ణయం తీసుకొనే పరిస్థితిలో ఆంధ్రదేశంలో పెద్ద ఆందోళన బయలుదేరింది. ఆ ప్రాజెక్టును తీసుకుంటే రాయలసీమ ప్రాంతమునకు, మద్రాసు ప్రాంతం వారికి ఎక్కువ లాభం కలిగి సర్కారు ప్రాంతాలలో కొంత ప్రాంతానికే లాభం కలుగుతుందనే పెద్ద ఆందోళన సర్కారు ప్రాంతం నుండి బయలుదేరింది. ఆ ప్రాజెక్టు చేబడితే రాయలసీమకు అంతా ఉపయోగంగా వుంటుందనే ఉద్దేశంతో ఆ ప్రాజెక్టు తీసుకోవాలని రాయలసీమలో ఆందోళన బయలుదేరింది. అప్పుడు సర్కారు నాయకులు కృష్ణా జలాల విషయంలో రాయలసీమకు న్యాయం కలుగజేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అప్పుడు కృష్ణా పెన్నార్ ప్రాజెక్టు చేపట్టకుండా దానిని విరమించుకోవడం జరిగింది. తరువాత 1953 లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడి 56 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. అంతవరకూ నందికొండ అని పిలువబడిన ప్రాజెక్టు నాగార్జునసాగర్ అయి దానికి 1955 లో జవహర్‌లాల్ నెహ్రూగారు ప్రారంభోత్సవం జరిపారు. అప్పుడు సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండి కృష్ణా జలాలకు సంబంధించి రాయలసీమవారికి ఇచ్చిన హామీని పురస్కరించుకొని శ్రీశైలం ప్రాజెక్టును చేపట్టటానికి ప్రయత్నం చేశారు. దానికి మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు అభ్యంతరం తెలుపగా సంజీవరెడ్డిగారు కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి శ్రీశైలం ప్రాజెక్టును హైడ్రో ప్రాజెక్టుగా తీసుకోడానికి నిర్ణయించారు. దానికి కూడ జవహర్‌లాల్ నెహ్రూగారే ప్రారంభోత్సవం చేశారు. అది 1963 లో ప్రారంభించబడినా తాబేలు నడకమాదిరి నడుస్తున్నది. ఆనాడు ఆంధ్ర సోదరులు, ఆంధ్రనాయకులు ఎన్నో హామీలు ఇవ్వడం జరిగింది. ఆ హామీలను నెరవేర్చవలసిన బాధ్యత సర్కారు మంత్రులమీద వుందని మనవిచేస్తున్నాను. మితవాద కమ్యూనిస్టులు ఆ హామీలను నెరవేర్చితీరాలని చెబుతున్నారు. కాని ఈనాడు సర్కారు

ప్రాంతం నుండి వచ్చినవారు రాయలసీమవారికి ఇచ్చిన హామీలు కృష్ణా జలాలను ఇచ్చే విషయంలో నెరవేర్చితీరాలి. వెనుకబడిన ప్రాంతానికి న్యాయం కలుగచేయాలి అని చెప్పేవారు లేకపోవడం విచారకరం, బాధాకరం. 1973 డిసెంబరులో భద్రావతి ఎవార్డ్ ఇచ్చారు, క్లియరెన్స్ అడిగారు. మన ప్రభుత్వం, మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు క్లియరెన్స్ ఇచ్చాయి. ఇచ్చి రెండు సంవత్సరాలు అయినా ఇప్పటివరకూ పెండింగ్‌లో వుంది. ఇటీవల గోదావరి వాటర్ డిస్‌ప్యూట్ విషయంలో మన ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని పరిష్కరించారు. అట్లాగే ఈ విషయంలో కూడా చొరవ తీసుకొని పరిష్కరించాలని కోరుతున్నాను. కర్ణాటక ముఖ్యమంత్రిగారు ఔట్ ఆఫ్ ట్రిబ్యునల్ తప్పక పరిష్కరించు కొంటామని చెప్పారు. కృష్ణా జలాల విషయంలో కూడా ఒక పరిష్కారానికి వస్తే రాయలసీమకు రావలసిన న్యాయమైన కోటా వస్తుందని విశ్వసిస్తున్నాను. సర్కారు సోదరులు, శాసన సభ్యులు, మంత్రులు కూడా ఆనాడు ఇచ్చిన హామీని తప్పక నెరవేరుస్తారని ఆశిస్తున్నాను. శ్రీశైలం ప్రాజెక్టుకు 1973 సంవత్సరం నుండి ఫండ్స్ బాగా వస్తున్నా పని మందగొడిగా జరుగుతున్నది. శ్రీశైలం ప్రాజెక్టును మల్టిపర్పస్ ప్రాజెక్టుగా మార్చే అవకాశాలు వున్నాయి. పవర్ మంత్రిగారు తెలంగాణా నుండి, వెనుకబడిన ప్రాంతం నుండి వచ్చినవారు. వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. నిన్ననే దిగువ శ్రీలేరు ప్రాజెక్టు ప్రారంభోత్సవం జరిగింది. చాలా సంతోషం. అట్లాగే ఈ ప్రాజెక్టును కూడా త్వరగా పూర్తిచేస్తే వచ్చే సంవత్సరానికి ఫస్ట్ యూనిట్ పూర్తి అయ్యేది. కాని దురదృష్టవశాత్తూ అది నత్త నడక నడుస్తున్నది. 1978-79 అంటున్నారు. 1980 వరకూ పోతుందేమోనన్న అనుమానం కలుగుతున్నది. కనుక పవర్ మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రాయలసీమ ప్రజలకు న్యాయం కలిగే విధంగా తొందరగా దీనిని పూర్తిచేస్తారని విశ్వసిస్తున్నాను. అనంతపురం జిల్లాలో మిడ్ పెన్నార్ సౌత్ కెనాల్ వుంది. అక్కడ 14, 15, 16 అని తూములు నిర్ణయించి పేర్లు కూడా పెట్టారు. వాటి క్రింద వేయి ఎకరాల ఆయకట్టు కూడా నిర్ధారణ చేశారు. కాని అధికారులు అన్యాయం చేశారు. వేయి ఎకరాల ఆయకట్టు నిర్ధారణ ఉన్న తరువాత ఏ కారణం లేకుండా తొలగించినందుకు అక్కడి ప్రజలు ఆందోళన పడుతున్నారు కృష్ణమూర్తి నాయుడుగారు ఆ వేయి ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కలుగచేయటానికి దీనిని తొలగించకుండ చూడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పల్లా వెంకటరావు (చెయ్యేరు) :— అధ్యక్షా, మంత్రులు ముగ్గురూ 10.40 a.m.
ప్రవేశపెట్టిన డిమాండులను హృదయపూర్వకంగా బలపరుస్తూ కొన్ని విషయములు మీ ద్వారా వారి దృష్టికి తీసుకు వస్తున్నాను. ఆంధ్రదేశము, మొత్తము దేశములో ఉన్న ఇతర రాష్ట్రాలకు ఆహార ధాన్యాలను సప్లయి చేస్తున్నది. కృష్ణా, గోదావరి నదులను పూర్తిగా వినియోగించుకొని నాగార్జున సాగర్, పోచంపాడు, మరికొన్ని ప్రాజెక్టులు వరల్డ్ బ్యాంకుల ద్వారా లోనులు సంపాదించుకొని వాటిని పూర్తి చేసుకుంటామనే ఆశ కనిపిస్తున్నది. వంద సంవత్సరాల పూర్వము కాటన్ దొర కట్టిన బ్యారేజీను యిపుడు పడగొట్టి దాన్ని

పునర్నిర్మించడానికి ప్రయత్నాలు చేయడము చాలా ముదావహము. కాని ఆ బ్యారేజి విషయములో పనులు నత్త నడక నడుస్తున్నవి. ప్రపంచ బ్యాంకు సహాయముతో 3 సంవత్సరాలు కాలంలో పూర్తి చేయకపోతే యీ ఆనకట్ట కూలిపోయే ప్రమాదము ఉన్నదని చెప్తున్నాను. దానిని పూర్తి చేయాలని కోరుతున్నాను. గోదావరి డెల్టా బొబ్బరిలంకలో కాకినాడ మొదలు యీస్ట్ గోదావరి వరకు ఆయకట్టు కట్టడమువల్ల చాలా లాభము జరిగింది అక్కడ అంతా సస్యశ్యామలముగా ఉంటూ సెంట్రల్ డెల్టా కలిగి కొన్ని వేల ఎకరాలు సాగు అయ్యే అవకాశము గల ప్రాంతములో యీ బ్యారేజీని పునర్నిర్మించడము వల్ల ప్రజలకు చాలా లాభము కలుగుతుంది ప్రభుత్వానికి మిగులు ధాన్యము కూడా ఉంటుంది. ఈనాడు సెంట్రల్ డెల్టాలో ఏదోవిధంగా 15 వేల ఎకరాలు సాగుకు తీసుకురావలసిన సమయములో అక్కడ ఆయకట్టును అభివృద్ధి చేసి అక్కడ ఉన్న పైపుల ద్వారా 2 లక్షల ఎకరాలకు నీరు సప్లయిచేయడం వల్ల సన్న సీసాలలోనించి ఏదో నీరు బొట్టు పడుతున్నట్లు ఉన్నది కాని మరిఏమీలేదు. కాబట్టి యీ కాలువలను కాకినాడ వరకు ఎక్స్టెండ్ చేయవలసినదిగా కోరుతున్నాము. మన డిపార్టుమెంటువారు యీ విషయములో సలహా యిచ్చి ఉంటారు. చీఫ్ ఇంజనీరు, సూపరెంటిండింగు యింజనీర్లు యీ విషయంలో సలహాలు యిచ్చి ఉంటారు. ఆ ప్రాంతములో కాలవలకు కట్టడములు లేకుండా పోయినాయి. కాబట్టి యీ కట్టలను బలం చేయవలసినదిగా కోరుతున్నాను. గట్లపై తూములు వేయడము వలన చాలా లాభము కలిగింది. కాకినాడ ప్రాంతములో గట్లు వేయడము విషయములో పెర్మనెంటుగా ఏర్పాట్లు చేయవలసినదిగా కోరుతున్నాను. అక్కడ గట్లకు తూములు వేయడమువల్ల చాలా వీలు కలిగింది. కాకినాడ ప్రాంతములో హైలాండులో సముద్రములోనికి గోదావరి నీరు పోయే సమయములో లంకలలో అడ్డు కట్ట వేసినట్లయితే కనీసము మొదటి పంట అయినా పండించడానికి వీలు అవుతుంది, ఈ విషయములో మంత్రిగారిని స్వయముగా పరిశీలించమని కోరుతున్నాను. ఇక గొగవరములో కెనాల్ విషయములో చీఫ్ యింజనీర్ చూపించిన ప్రకారము రెండు కట్టలను వేసినట్లయితే నీరు నిలవడానికి అవకాశము ఉంటుంది. అపుడు రెండువేల ఎకరాల దాకా సాగు చేసే అవకాశము కూడా ఉంటుంది. ఇక ఎలక్ట్రిసిటీ విషయములో యింతకాలము అయినా కూడా మనం ఎక్కడ ఉన్నామో అక్కడనే ఉన్నాము. 30 శాతము గ్రామాలు కూడా ఎలక్ట్రిసిటీ వేయలేకపోయినాము. ఇక అగ్రికల్చర్ విషయములో కూడా ఏమీ చేయలేకపోతున్నాము. రాత్రి ఏదో 5, 6 గంటలు మాత్రమే సప్లయి చేయగలుగుతున్నాము అంటున్నారు కాని అది రైతులకు చాలా యిబ్బందులు కలుగుతున్నవి. దానివల్ల కనీసము అగ్రికల్చరల్ పర్పస్ కి లోటు లేకుండా చూడాలని కోరుతున్నాను. ఈ విలేజీలలో హౌసింగ్ స్కీములకొరకు పట్టాలను యివ్వాలని కోరుతున్నాను, ముందు హరిజనులకు పట్టాలు యివ్వాలి. తరువాతనే మిగిలిన వారికి యీ పట్టాలను యివ్వవలసినదిగా కోరుతున్నాను. ముమ్మిడివరములో 8, 10 గ్రామాలలో యిప్పటివరకు కూడా కరెంటు రాలేదు,

త్వరలో అక్కడ ఒక ఎలక్ట్రిసిటి సబ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈ స్కీములు ఒక ఫిల్టర్ పాయింటులో 100, 200 ఫిల్టర్ పాయింటులలో సాగు అయ్యే ప్రాంతాలు ఉంటాయి. కాబట్టి గోదావరి మీద యీ పనులు చేసినట్లయితే 100, 186 ఎకరాలను సాగుచేయవచ్చు: ఇక ఖాదీ బోర్డు పరిశ్రమల గురించి నూలు తీసేవారికి చెరకాలు నడవడానికి కరెంటుకొరకు దరఖాస్తు పెట్టుకుంటే డబ్బులేదు అంటున్నారు. ఇక యీ నూలు పరిశ్రమను ఎలా అభివృద్ధి చేస్తాము. ఈ విషయములో ఎలక్ట్రిసిటీ మంత్రిగారు సమాధానము చెప్పవలసినదిగా కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఇ. బసప్ప (ఉరవకొండ):—అధ్యక్షా, యిరిగేషన్ మంత్రి గారు ప్రవేశపెట్టిన యీ డిమాండును నేను అన్ని విధాల అమోదిస్తూ ప్రభుత్వ దృష్టికి కొన్ని విషయాలు తీసుకువస్తున్నాను. ముఖ్యముగా అచరణ యోగ్యమగు కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. నదీ జలాల విషయములో ముఖ్యమంత్రి గారు ఎంతో చాకచక్యముతో గోదావరి జలాల సమస్యను పరిష్కారము చేసి నందుకు వారికి నేను నా ధన్యవాదాలు అర్పించుకుంటున్నాను. వెనుకబడిన ప్రాంతాలగురించి ముఖ్యంగా అనంతపురం, రాయలసీమ ప్రాంతాలలో ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని దానికి ప్రాముఖ్యము యివ్వాలి. ప్రతి గ్రామంలో ఉండే చిన్న చిన్న కుంటలను పెద్ద కుంటలుగా చేసి నీరు వృధా కాకుండా అక్కడక్కడ ఆపి ఆ జలాశయాన్ని వినియోగించుకొనుటకు తీవ్రమైన కృషి చేయాలని కోరుతున్నాను. గ్రౌండు వాటర్‌ను బయటకు తీసి వెల్ ఇరిగేషను ఎక్కువగా డెవలప్ చేస్తే కొంతవరకు ఉపయోగకరంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. వాటికి ఎక్కువగా ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నాను. తుంగభద్ర హై లెవెల్ ఛానల్ మా ప్రాంతంలో ఉంది. ఆ ప్రాంతంలో ప్రతి సంవత్సరం ముఖ్యంగా నా నియోజకవర్గానికి 20 రోజులు ఆలస్యంగా నీరు వస్తుంది. ఆ వచ్చిన తరువాత చెరువు నిండడానికి 10,12 రోజులు పడుతుంది. అందుచేత రైతులు 20 రోజులు ఆలస్యంగా విత్తనాలు. నాట్లు వేయడం జరుగుతున్నది. డిసంబరు 21 వ తేదికి కాలువలలోని నీరు ఆపివేయడం జరుగుతున్నది. దానివల్ల పంటలు దెబ్బతింటాయని ప్రతి సంవత్సరం 10. 20 రోజులు అదనంగా నీరు ఇవ్వాలని ప్రయత్నం చేయడం జరుగుతున్నది. కాబట్టి ఆ ఆలస్యం జరుగకుండా చేయాలని మనవిచేస్తున్నాను. నా నియోజక వర్గానికి సంబంధించిన లిఫ్టు ఇరిగేషను గురించి నేను ఎన్నోసార్లు ఈ సభలో చెప్పాను. సీపేజివల్ల మంచి విలువైన భూములు పాడైపోతున్నాయి. పంటలు లేకుండా పోతున్నాయి. డిస్ట్రిక్టుకు సంబంధించిన ఏరియాలో లిఫ్టు ఇరిగేషను. ఇతర స్లూయిస్ ఇచ్చి ఇంకా కొంత ఆయకట్టు డెవలప్ చేయాలని చెప్పాను. ఆ విషయం మంత్రిగారికి తెలుసు. ఆ వెనుకబడిన ప్రాంతాలలోని గ్రామాలకు నీరు ఇచ్చే దానికి సదుపాయాలు కలుగజేయాలని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ఆయకట్టు రోడ్సు గురించి గమనించడం లేదు. అక్కడ జనుము వగైరా తీసుకొని పోవడానికి వీలులేకుండా ఉన్నాయి. వాటికి ప్రాధాన్యం ఇవ్వడం లేదు. ఇది చాలా విచారకరమైన విషయం. ఆయకట్టు రోడ్సు చాలా అవసరం. కాబట్టి 10-50 a.m.

వీటికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నాను. ఫీడ్ ఛానల్సు లేకపోవడం వల్ల రైతులు తమకు ఉన్నటువంటి ఆయకట్టును పెంచుకునే అవకాశం లేకుండా పోతున్నది. కాబట్టి ఫీడ్ ఛానల్సుకు ఎక్కువ డబ్బు కేటాయించాలని కోరుతున్నాను. అదే విధంగా ఆయకట్టు రోడ్సుకు కూడా ఎక్కువ కేటాయించి అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. రైతులు వారికి ఇచ్చిన ఆయకట్టు పూర్తిగా వినియోగించుకోకుండా ఉన్నారు వారు డబ్బు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి రైతులకు కొంత ధన సహాయం కలుగజేస్తే వారి యావత్తు ఆయకట్టు వినియోగించుకోడానికి ప్రయత్నం చేస్తారు కాబట్టి వారికి అటువంటి ఆర్థిక స్థోమతు కలిగించాలని మనవి చేస్తున్నాను. సీపేజి వచ్చే ప్రాంతాలలో అదనంగా నీరు ఇస్తే పంటలు ఎక్కువ పండించడానికి వీలు ఉంటుంది కాబట్టి ఆ ఏరియాలలో నీరు అదనంగా ఇవ్వాలని కోరుతున్నాను. ఇక ఎలక్ట్రిసిటీ విషయం చాలా దారుణంగా ఉంది. ఇప్పుడు ధాన్యం ధరలు పడిపోవడంవల్ల రైతులకు గిట్టుబాటు కాక నానా ఇబ్బందులు పడుతున్నారు వెల్ ఇరిగేషను ఉండే ప్రాంతాలలో ఎలక్ట్రిసిటీ విషయంలో ప్రభుత్వం చాలా ఖచ్చితంగా ఉండడంవల్ల మాకు ఆందోళనకరంగా ఉంది. ఈ విషయంలో రైతులు ఎన్నో విజ్ఞప్తులు చేసారు. ఈ అసెంబ్లీలో కూడా ఎంతోమంది గౌరవ సభ్యులు తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేసారు. ఏమైనా ప్రభుత్వం సానుభూతితో చూసి ఎలక్ట్రిసిటీ రేటు ఎంతో కొంత తగ్గించాలని మనవిచేస్తున్నాను. నల్లరేగడి ఉండే మా ప్రాంతాలలో పంటలు పండించే పరిస్థితులు చాలా తక్కువ ఉన్నాయి. మా ప్రాంతంలో 10, 15 అంగుళాలకంటె వర్షం ఎక్కువ లేదు. ఈ ప్రాంతంలో వచ్చే కొద్ది వర్షపు నీటిని అయినా ఆపడానికి ప్రతి గ్రామంలో ఒక చెరువు ఏర్పాటు చేసే అవకాశం కలుగజేయాలని కోరుతున్నాను. మైనర్ ఇరిగేషను మంత్రిగారు ఏ పద్దు క్రింద అయినా కాని-6 పాయింట్సు ఫార్ములా పద్దు క్రింద కాని డి.పి.ఎ.పి. ప్రోగ్రాం క్రింద కాని ఏర్పాటు చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను మాకు తుంగభద్ర హై లెవెల్ ఛానల్ తప్ప ఇంకేమీ లేదు. ఈ ప్రాంతాలలో ఇంకా కొన్ని వేల ఎకరాల భూమి సాగులోకి తీసుకొని రావాలంటే కృష్ణా-పెన్నారు ప్రాజెక్టును తీసుకోని రావాలి. ముఖ్యంగా శ్రీశైలం ప్రాజెక్టును మల్టీ పర్పస్ ప్రాజెక్టుగా చేయకపోతే మా గతి అదోగతిపాలై పోతుందని మనవి చేస్తున్నాను. ఇంతకు ముందు శ్రీ వెంకటరెడ్డిగారు చెప్పింది చాలా సమంజసం. రాయలసీమలాంటి వెనుకబడిన ప్రాంతానికి చేయకపోవడం జరుగుతున్నది. మీరు ఎప్పుడూ తెలంగాణా, సర్కారు ఆంధ్ర గురించి ఎక్కువ పాటుపడుతూ ఉండడం, శ్రద్ధ వహించడమే జరుగుతున్నది. కాని మా రాయలసీమ పరిస్థితులను ఎక్కువగా గమనించకుండా ఉండడం కొంత బాధాకరమైన విషయం. దీనిని కొంచెము ఆలోచించి రాయలసీమ వాసులకు తగు న్యాయం చేకూర్చాలని కోరుతున్నాను. ప్రభుత్వం ముఖ్యమంత్రిగారు, సీనియర్ మంత్రులు దీనిని గమనించి న్యాయం చేకూర్చాలని మనవి చేస్తున్నాను. నేడు రాయలసీమ వాసుల పోరు చాలా తగ్గిపోయింది. వారి నాయకత్వం లోపించింది. కనీసం శ్రీశైలం ప్రాజెక్టును

మల్టీ పర్పస్ ప్రాజెక్టుగా చేయాలని కోరుతున్నాను. అలాచేయకపోతే పెద్దలు చేసినటువంటి శ్రీబాగ్ ఒడంబడికకు విలువ లేకుండా పోతుంది. ఆనాడు ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేసుకునేప్పుడు శ్రీబాగ్ ఒడంబడిక జరిగింది. అది ఈనాడు గమనించకపోతే శ్రీబాగ్ ఒడంబడిక విలువ ఏమైపోతుందో ఆలోచించాలని కోరుతున్నాను ఇది గమనించకపోతే ప్రజలలో ఒక విధమైన నిరుత్సాహం ఏర్పడి ఇది ఆందోళనకు గురి అవుతుంది. కాబట్టి పెద్దలు ఈ విషయాన్ని గ్రహించి శ్రీశైలం ప్రాజెక్టును విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు క్రిందే కాకుండా మల్టీ పర్పస్ ప్రాజెక్టుగా చేసి మా వెనుకబడిన అనంతపురం జిల్లాకు చేయూతనివ్వాలని మనవిచేస్తున్నాను. అక్కడున్నటువంటి రైతాంగాన్ని సంతోషపెట్టడానికి, కరువు కాటకాలు లేకుండా చేయడానికి తీవ్రమైన కృషి చేయకపోతే బాధాకరంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. కొన్ని గ్రామాలలో నీరు వృధాగా పారుతున్నది. ఆ విధంగా నీరు పోకుండా పంటలు పండించడానికి వినియోగించుకునేదానికి, ఇంకా కొన్ని గ్రామాలకు నీరు ఇప్పించే ఏర్పాట్లు చేయాలని కోరుతూ తమరు ఈ అవకాశం ఇచ్చినందుకు అభివందనలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

* శ్రీ జి. కోటయ్య (చీరాల) :—అధ్యక్షా, ఈనాడు ప్రవేశపెట్టినటువంటి అన్ని డిమాండులను బలపరుస్తున్నాను. అందులో ముఖ్యంగా మైన మెరుపు మంత్రిగారు ప్రవేశపెట్టిన మెరుపు పద్దును గురించి మాట్లాడతాను ఏ దేశం అయినా అభివృద్ధిలోకి రావాలి అంటే ఆ దేశానికి 3 వస్తువులు ప్రధానం. అవి ఎలక్ట్రిసిటీ, నీరు, ఇనుము. పరిశ్రమలకు ఇనుము, ఎలక్ట్రిసిటీ అవసరం. అలాగే వ్యవసాయానికి ఎలక్ట్రిసిటీ, నీరు అవసరం. ఈ 3 లోపిస్తే మనం ఎన్ని అభివృద్ధికరమైన ప్రణాళికలు వేసినా, మనం ఈ ఫ్యానుల క్రింద, లైట్ల క్రింద కూర్చొని ఎన్ని చర్చలు జరిపినా జరిగేది సున్న. మేలు ఏమీ కాదు. కాబట్టి ప్రభుత్వం మూడింటిని అదుపులో పెట్టుకొని ప్రజలకు కావలసింది యేదో 11-00 a. m.
దానిని సప్లయి చేస్తేనే కాని దేశం అభివృద్ధి మార్గంలో నడవదు. మా చీరాల ప్రాంతంలో ఉన్నటువంటి వేటపాలెం, పందేలపల్లి మొదలైన గ్రామాలలో విదేశాలకు యెగుమతి అయ్యే చేనేత వస్త్రాలు ఇక్కడ తయారవుతున్నాయి. ప్రతి సంవత్సరం 6 కోట్ల రూపాయలు విలువగల చేనేత వస్త్రాలు ఇక్కడ నుండి దిగుమతి అవుతున్నాయి. ఇక్కడవాల్లు పగలంతా వస్త్రాలను నేస్తూ ఇంకా ఎక్కువ వస్త్రాలను ఉత్పత్తి చేయాలని రాత్రి 10, 11 గంటల దాకా ఎలక్ట్రిక్ బల్బుల క్రింద మగ్గాలను ఉంచుకొని నేత నేసేటప్పుడు ఆ ఎలక్ట్రిక్ బల్బులు ఆరిపోతూ ఉంటాయి. నేను ఆ ప్రాంతానికి వెడితే ఆ పారిశ్రామికులు నా మీద రిప్రజెంటేషన్ తీసుకొచ్చి "ఈ దీపాలు ఆరిపోతున్నాయి మీ మంత్రిగారిని ఎలక్ట్రిసిటీ దీపాలు వెలిగించమనండి" అంటారు. "మంత్రిగారు రాజారాం గారు చాలా మారిచి వారు వాడవాడలా చీ ట్లపారద్రోలి మెరుపు దీపాలు మెరిపించు మంత్రి మానసులు" అని నేను చెబుతున్నాను. కాని వారు యేమంటారు అంటే; "అతను మీద దయ ఉంది అట్లా చెబుతున్నావు అని అవసరంబగు వేళ దీపాలు ఆర్పివేసి అవస్థలు సృష్టించే అమాత్యవరుడు అతను అని" వారు అంటారు. ఈ విధంగా నాకు వాళ్ళకు పెద్ద లడాయి. అందుచేత పారిశ్రామికులకు యీ ఎలక్ట్రిసిటీ చాలా

ప్రధానమైనది. దీపాలు ఆర్పివేసి చేసే పనులు లేవా అంటే అవి ఉన్నాయి, ఆ పనులు చేసేటప్పుడు దీపాలు ఆర్పివేయవచ్చు తప్పులేదు. కాని యెప్పుడు అవసరమో అప్పుడే ఆ దీపాలు వెలిగించి ఉంచాలనే నా కోరిక. చీరాల నియోజక వర్గంలో సముద్రపు ఒడ్డున ఉన్నటువంటి కొన్ని గ్రామాల ప్రజలు వెలుతురు లేక నానా అవస్థలుపడుతున్నారు. అక్కడ 20 గ్రామాలకు ఎలక్ట్రిఫికేషన్ చేయించమని పెట్టినటువంటి దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. వాటికి కూడా ఆలోచించమని తగిన ఫండ్సు రాగానే వెంటనే వాటిని ఎలక్ట్రిఫై చేయించమని కోరుతున్నాను. ఎక్కడయినా కరెంటు ఆగిపోతే ఫరవాలేదు కాని డ్రగ్ మాన్యుఫ్యాక్చరింగ్ కన్సర్న్సులో యీ ఎలక్ట్రిసిటీ ఆగిపోతే చాలా యిబ్బంది ఉంది. ఎందుచేతనంటే మెడిసన్ తయారుచేసేటప్పుడు వారు 15 వేలు 20 వేలు ఖరీదు చేసేటటువంటి టాబులెట్స్ గాని, పిల్స్ గాని ఒక బాచ్ కలుపుతూ ఉంటారు. ఆ బాచ్ తయారు చేవేటప్పుడు మధ్యలో ఎలక్ట్రిసిటీ ఆగిపోతే ఆ టేబిలెట్స్ కాని ఆ పిల్స్ కాని తయారు కాకుండా ఆ కంపోజిషను యొక్క శక్తి చచ్చి పోయి ఆ బాచ్ సర్వనాశనం అయ్యి 15 వేలు 20 వేలు రూపాయలు నష్టం అయిపోతుంది. అందుచేత అటువంటిది జరగకుండా కరెంటు ఆగకుండా సప్లయి అయ్యేటట్లుగా చూడాలి. మరియు హాస్పిటల్స్‌లో ఆపరేషను థియేటర్సులో ఇంకొక బాధ ఉంది, అక్కడ పేషెంట్సుకు ఆపరేషను అయ్యేటప్పుడు ఎలక్ట్రిసిటీ ఫెయిల్ అయితే పేషెంటు స్వర్గానికే టపా కడతాడు. అందుచేత యీ ఎలక్ట్రిటీ చాలా ముఖ్యం. ఈ విషయంలో మంత్రిగారు చాలా శ్రద్ధ తీసుకోవాలి. ఒక వైపు మనము ఎలక్ట్రిసిటీ చాలడంలేదని బాధపడుతూ ఉంటే చాలామంది ఈ హైదరాబాదు సిటీలో కాని, గ్రామాలలో కాని రంగురంగుల ఎలక్ట్రిక్ బల్బులు వేసి ఆ మేడపై నుంచి క్రింది వరకు వ్రేలాడు తీస్తూ ఉంటారు. ఈ విధంగా దర్జాగా యీ డెకరేషనుకు ప్రజలకు ముఖ్యావసరమైనటువంటి ఎలక్ట్రిసిటీని వృధా చేయడము కాదా, ఒకసారి మంత్రిగారిని నేను అడిగినప్పుడు ఇటువంటివి తొలగిస్తానని వాగ్దానం చేశారు. కాని దానిని వారు అమలుపరచలేదు. కనీసం మంత్రిగారు నేను చెప్పింది దృష్టిలో పెట్టుకొని ఎలక్ట్రిసిటీ సక్రమంగా సప్లయి చేసి దేశాభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నాను. నాకు మీరు యీ సమయం ఇచ్చినందుకు హృదయపూర్వక నమస్కారాలు సమర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. సీతారామయ్య (కమలాపురం) :— అధ్యక్షా, మన మంత్రులు ప్రవేశపెట్టినటువంటి పద్దులను అన్నింటినీ మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. ముఖ్యంగా యీసారి యిరిగేషన్ కొరకు విద్యుచ్ఛక్తి కొరకు చాలా డబ్బు కేటాయించి యీ పనులు చేస్తున్నందుకు మన ముఖ్యమంత్రిగారిని, తదితర మంత్రులను నేను అభినందిస్తున్నాను. అనేక సంవత్సరాలుగా కరువుకాటకాలలో ఉన్నటువంటి రాయలసీమ జిల్లాలలో కొన్ని కొన్ని చిన్నతరహా ప్రాజెక్టులు కాని మధ్యతరహా ప్రాజెక్టులు కాని ఆ పనులు బాగా చురుకుగా కొనసాగిస్తున్నందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. ముఖ్యంగా మైలవరం ప్రాజెక్టు విషయంలో 1977 జూన్ కు పూర్తి చేస్తామని ప్రకటన చేసినారు. అది మా ఏరియాకు మా

డప జిల్లాలో ప్రొద్దుటూరు, కమలాపురం, జమ్మలమడుగు తాలూకాలకు చాలా పయోగకరమైనది. దీని విషయంలో మంత్రిగారికి మనవిచేసేదేమిటంటే-ఆ ధ్యతరహా ప్రాజెక్టు ప్రాంతం యీ నీరు పారే ప్రాంతం అంతా నల్లరేగడి ామి. అక్కడ వర్షం వచ్చినప్పుడు ఆ నీరు అంతా వచ్చి ఒక గ్రామం నుంచి యింకొక గ్రామానికి ప్రజలు వెళ్ళడానికి, మరియు అక్కడి రైతులు బండ్లు ోవడానికి వీలులేక వ్యవసాయం చేసుకోవడానికి చాలా కష్టంగా ఉంటోంది. ందుచేత అక్కడ రోడ్డు సౌకర్యం కలుగజేయడానికి ఒక మాస్టర్ ప్లాను యారు చేసి ఆ పని ప్రారంభించడానికి చూడాలని మన మీడియం యిరిగేషన్ నిస్టరుగారిని కోరుతున్నాను. ఈ కే.సి. కెనాల్ నీరు మామూలుగా మా ల్లాకు జూన్ మొదటివారం తరువాత 10 వ తారీఖుకు కాని మాకు రాదు. ట్లా కాకుండా జూన్ మొదటివారంలోనే ఆ నీళ్ళు మాకు సప్లయి చేస్తే నారు ోసుకోవడానికి, కొంచెం తొందరగా నాట్లు వేసుకుంటే పైర్లు బాగా ండేదానికి అవకాశం ఉంటుంది. కనుక ఆ విషయాన్ని మంత్రిగారు లోచించవలసిందిగా కోరుతున్నాను. ఆ విషయాన్ని లోచించవలసిందిగా నేను మంత్రిగారికి మనవి చేస్తున్నాను. మైనర్ యిరిగేషన్ వ్యవహారాలలో మా కడపజిల్లాలో బాగా జరుగుతున్నది గాని 11-10 a.m. ా నియోజకవర్గంలో కలమలలో ఎఱ్ఱ చెరువు అని యున్నది. చాల పురాతన మైనది. రెండుమూడు సంవత్సరాలు రిపేర్ చేసినారు గాని మళ్ళీ తెగి పోతున్నది. 1972 నుంచి ఈ విషయాన్ని ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను. కాని ఆ చెరువు అట్లాగే యున్నది. త్వరత్వరగా చిన్నచిన్న పనులు చేయలేకపోతే ప్రభుత్వానికి మంచిది కాదని నేను మనవి చేస్తున్నాను.

విద్యుచ్ఛక్తి విషయం. అక్రమంగా రైతులు వాడుకొన్నారని తెలిసి నప్పుడు వారికి విధించే పెనాల్టి చాల ఎక్కువగా యున్నదని మనవి చేస్తున్నాను. కమలాపురం తాలూకాలో ఎల్లారెడ్డిపల్లిలో జి. సుబ్బన్న అనే రైతు యిరెగ్యులర్ గా కరెంట్ వాడుకొన్నాడని 22,250 రూపాయలు పెనాల్టి విధించారు. యిది రైతుకు చాల బాధకరమైనది. బావి, భూమి అమ్మినప్పటికి కూడ 22 వేల రూపాయలు రావు. తప్పు చేసిన వాడిని దండించవలసిందే. చిన్న దొంగతనం చేసిన వాడికి ఉరి శిక్ష వేయము. ఆరు నెలలు మూడు నెలలు శిక్ష ఆ విధంగా చిన్న తప్పుకు బ్రహ్మాండమైన శిక్ష విధించడం న్యాయం కాదు. రైతుల మీద ఈ విధమైన జరిమానా విధించడం కష్టదాయకమైనది. తిరిగి వారు 10 వేల రూపాయలు కడితే గాని కరెంట్ యివ్వరు. సగం డబ్బు జరిమానా విధించడం కష్టదాయకమైన పద్ధతి. ఈ పద్ధతి మార్చాలి. ఎలక్ట్రిసిటి టారిఫ్ సిస్టమ్ ఎట్లా పెట్టారంటే సంవత్సరంలో 240 రోజులు పారించుకొన్నా 360 రోజులు పారించు కొన్నట్లు జరిమానా వేస్తున్నారు. ఈ విషయం ఎస్. ఇ. ఎ. ఇ., డి. ఇ. లతో చెప్పాను. పొలాలలోకి వెళ్ళి, ఎన్ని రోజులు పారించుకుంటున్నారో చూసి న్యాయమైన శిక్షను, పెనాల్టిని విధించడం సబబుగా ఉంటుంది గాని ఈ విధమైన పద్ధతిలో చేయడం కష్టంగా ఉంటుంది. ఇది తప్పకుండా పరిగణనలోకి తీసుకో వాలని మనవి చేస్తున్నాను. మారుమూల గ్రామాలకు విద్యుచ్ఛక్తి కావాలి,

బావి మీద ఆధారపడే రైతులు అయిల్ యింజన్‌లు పెట్టుకొని పారించుకొని పండించుకోవడం కష్టం. ధర ఎక్కువ అవుతుంది. చాల కష్టనష్టాలకు గురి అవుతున్నారు. మారు మూల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లై చేసే విషయంలో రిటరన్స్ లెక్క పెట్టకోకుండా వారికి కన్‌సెషన్ యిచ్చే విధానాన్ని అవలంభించి, కడప జిల్లాలో, రాయలసీమలో యిప్పుడు యిచ్చిన దానిని తగ్గించి మారు మూల గ్రామాలకు సప్లయి చేసేటట్లుగా మార్పు చేయాలని విద్యుచ్ఛక్తి మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. నందిమండలం దగ్గర కడప తాలూకాలో పాపాగ్ని నది యున్నది. పాపాగ్ని నదికి ఆనకట్ట కట్టి అక్కడ సమీపంలో గొందిపల్లిలో రిజర్వాయరు నిర్మించి కాలవల ద్వారా నీళ్ళు మళ్ళించినట్లయితే 10, 12 గ్రామాలకు ఉపయోగపడుతుంది. నాలుగువందల ఎకరాలు పారేదానికి అవకాశం ఉన్నది. ఆ విషయం మీడియమ్ యిరిగేషన్ మంత్రిగారికి, ఆ యింజనీర్‌కు కూడా విజ్ఞప్తి చేసి ఉన్నాను. నాకు ఒక యిన్‌ఫర్మేషన్ వచ్చింది. పాపాగ్ని నదికి ఆనకట్టలు, చెరువులు కట్టకుండా ప్రభుత్వ ఆంక్ష విధించినదని యిన్‌ఫర్మేషన్ వచ్చినది. సత్యాసత్యాలు తెలియ లేదు. సోమశిల ప్రాజెక్టు నీరు తక్కువ వస్తుందనే ఉద్దేశ్యంతో ఆంక్ష విధించినారు అని తెలుస్తున్నది. పూర్తిగా సత్యమైన విషయం తెలియదు. కరువు కాటకాలలో ఉన్న గ్రామాలకు యిటువంటి ఆంక్ష విధించడం వల్ల కొంత నష్టం వస్తుంది. ముందు ఉన్న గ్రామాలు, కరువు కాటకాలతో ఉన్నప్పుడు వీటిని యిగ్నోర్ చేసి క్రింది గ్రామాలకు నీరు యివ్వాలనే పద్ధతి న్యాయమైనది కాదు, ధర్మమైనది కాదు.

విద్యుచ్ఛక్తి విషయంలో—మోటారులు కాలిపోతాయి. ఒక గ్రామానికి ఒక మోటారు క్రింద 300 ఎకరాలు, 400 ఎకరాలు భూమి ఉంటుంది. రైతులు పొలానికి నీరు పెట్టుకొన్న తరువాత మోటారు కాలిపోతే నెల, మూడు నెలలు బాగు కాకుండా ఆలస్యం అయిపోతే రైతు పరిస్థితి ఏమి అవుతుందో ఆలోచన చేయాలి. దానికిఏర్పాటుచేయాలి. ఒకగ్రామంలో మోటారుకాలిపోతే అది తయారు చేసేదానికి కడప తీసుకువెళ్ళి తిరిగి యిక్కడికి తీసుకువచ్చే దానికి రెండు మాసాలు మూడు మాసాలు పడుతుంది. ఇది రైతులకు చాలా నష్టదాయకమైన విషయం. పన్ను కట్టేటప్పుడు నెల నెలకు కట్టాలని ఖచ్చితంగా చెపుతారు. వారికి సప్లయి చేసే విషయంలో ఆలస్యం అయినప్పటికి పన్ను కట్టుకొనే విషయంలో ఖచ్చితంగా ఉంటారు. మోటారు కాలిపోయినప్పుడు వారం రోజులలోపల సప్లయి చేసి తిరిగి నీరు పారించుకొనే దానికి అవకాశం కల్పించవలసిందిగా విద్యుచ్ఛక్తి మంత్రిగారికి తదితర అధికారులకు మనవి చేస్తున్నాను. కరువుకాటకాల నుంచి కాపాడ్డ, విద్యుచ్ఛక్తి సప్లయి విషయంలో త్వరత్వరగా నిర్ణయాలు తీసుకొన్నందుకు, అనేక కోట్ల రూపాయలు ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని ఖర్చు పెడుతున్నందుకు నేను ప్రభుత్వానికి నా కృతజ్ఞత తెలుపుకొని విరమించుకుంటున్నాను.

శ్రీమతి డి. భానుతిలకం (కొత్తపేట) :—అధ్యక్షా, ఇరిగేషన్ మంత్రిగారు ముఖ్యమంత్రిగారు, విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును నేను

సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ఇరిగేషన్ మీద ఎంత ఖర్చు పెట్టినా వేస్టు అనేది లేదు. ఎంత ఖర్చు పెట్టినా సరిపోవడం అనేది లేదు. వ్యవసాయానికి ప్రతిచోట నీరు చాల అత్యవసరం. నా నియోజక వర్గంలో వానపల్లి గ్రామం అని యున్నది. ఆ గ్రామానికి రివెట్ మెంట్ కట్టాలని దాదాపు 14 సంవత్సరాల మంచి ప్రపోజల్ యున్నది. అది చీఫ్ మినిష్టర్ గారికి కూడా రిప్రజంట్ చేయడం జరిగింది కాని దానిమీద యింతవరకు యాక్షన్ తీసుకోలేదు.

(Quoram Bell)

నా నియోజకవర్గంలో వానపల్లి గ్రామానికి రివెట్ మెంట్ అవసరమని మనవి చేస్తున్నాను. అక్కడ 5, 6 వేల మంది ప్రజలు బ్రతుకుతున్నారు. అనేక వేల ఎకరాలు సాగు చేస్తున్నారు. ఈ రివెట్ మెంట్ కట్టకపోతే గోదావరి నది ప్రవహించి వరదల టైమ్‌లో నీరు నిలిచిపోవడం జరుగుతుంది. దీనివల్ల అనేక కుటుంబాలు రక్షింపబడతాయి. అనేక వేల ఎకరాలు సాగుచేసుకోబడతాయి. ప్రభుత్వం అటువంటి చర్యలు తీసుకోకపోతే నది పాతం ఆయిపోవడానికి అస్కారం యున్నదని మనవి చేస్తున్నాను. అందుచేత ప్రభుత్వం గట్టిగా పరిశీలించి, త్వరగా మార్చి ఏప్రిల్ లో దీనికి ఆ డబ్బు శాంక్షను చేసి ఆ పని ప్రారంభించవలసిందిగా నేను ప్రభుత్వానికి పదేపదే విజ్ఞప్తి చేస్తున్నాను. గోదావరి వరద వచ్చాక లక్షల రూపాయల ఖర్చు పెట్టే దానికంటె గోదావరి రాకుండా వారి ప్రాణాలు కాపాడడం ఎంతో అవసరం. విద్యుచ్ఛక్తి శాఖామాత్యులకు ఒక విషయం మనవి చేస్తున్నాను. మాచ్ ఖండ్ వెళ్ళడం జరిగింది. అక్కడ ఆంధ్రప్రదేశ్ యొక్క పాఠశాల లేదని మాకు రిప్రజంట్ చేయడం జరిగింది. అక్కడ పని చేస్తున్నటువంటి ఆంధ్ర ఎంప్లాయీస్‌కు పాఠశాల నిర్వహించవలసిందిగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. వ్యవసాయ రంగంలో విద్యుచ్ఛక్తి చాల అవసరం. ఎక్కువ పన్నులు లేకుండా ఎక్కువ ఎలక్ట్రిసిటి సరఫరా చేయువలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.వి. రమణ :—అధ్యక్షా, సభవారి ముందున్న పద్దులను నేను 11-20 a.m.
బలపరుస్తున్నాను. ఇరిగేషన్ విషయంలో చెప్పాలంటే విశాఖపట్నంలో ఐదు నదులున్నప్పటికి ఒక నది జీవనది కాదు. ఏ నదిపైన ప్రాజెక్టులు లేవు ముఖ్య మంత్రి వెంగళరావుగారు అధికారంలోనికి వచ్చిన తరువాత కృష్ణమూర్తి నాయుడు గారు ఈశాఖ తీసుకున్న తరువాత శారదా నదిపై ఒక రిజర్వాయరు కట్టడానికి పునాదిరాయి వేయడం. వర్క్ ప్రోగ్రెస్ లోనికి రావడం జరిగింది. మిగతా నదులపై ఇంకా ప్రాజెక్టులు రావలసి ఉంది. గౌరవనీయులైన మంత్రిగారు సమాధానం చెబుతూ చంపావతిపై ప్రాజెక్టు కట్టడానికి ఉండే ఇబ్బందులు చెప్పారు. వెనుకబడిన జిల్లా కావడంవల్ల దీనిని రిలాక్స్ చేసి ఐవా ఇవ్వాలని కోరుతున్నాను, విశాఖపట్నం జిల్లాలో మైనరు ఇరిగేషనుకు ప్రాముఖ్యత ఇవ్వవలసి ఉంది, లిఫ్టు ఇరిగేషను డీప్ బోర్స్ కావాలి అనుకుంటే ఇన్వెస్టిగేషను డివిజనులో ఉన్నవారు చాలని పరిస్థితి వస్తుంది. వనరులు తీసుకుంటే వందల సంఖ్యలో ఉన్నాయి కాని ఇన్వెస్టిగేట్ చేసినవి తక్కువ ఉన్నాయి. వారు స్టాఫ్ చాలడం లేదు అంటున్నారు. ఐడిటి మీటింగులో కలెక్టరుగారి దృష్టికి

తీసుకువస్తే వారు ప్రభుత్వానికి వ్రాస్తాం అన్నారు. స్పెషల్ డివిజను వే ఐనప్పటికి లేదా స్టాఫ్ పెంచి ఐనా ఇన్వెస్టిగేషన్ చేసి లిఫ్ట్ ఇరిగేషన్, డీప్ బోర్ తీసుకోవలసిన బాధ్యత ఉంది. కొండ గడ్డలు, కాలువలు, చిన్న కట్టలు కట్టి మనకు సరిపోవడానికి అవకాశం ఉంది. అది జరుగలేదు. అదంతా ఇదివరకి జమీందారీ ఏరియా కావడం వల్ల ఏ పనులు లేవు సరిగదా రిపేర్సుకూడా లేవ అక్కడ చాలా రిపేర్సు జరుగవలసినవి ఉన్నాయి. డబ్బు చాలడంలేదు ప్రభుత్వం ఇచ్చే డబ్బు ఎకరానికి రు. 6 లు. అందులోనే అంతా జరగాలంటే సాధ్యం కాని పరిస్థితి. సమితులు వచ్చిన తరువాత వారు అనేక రకాలై మొక్కలు పాతడం జరిగింది. అవన్నీ నాకు జ్ఞాపకం లేదు కాని ఒక్కొక్క చోట మొత్తం నీరు అవే కంప్లీట్ చేస్తున్నాయి. పది సంవత్సరాలకు ఇచ్చి డబ్బు అయినా రిపేర్సుకు చాలదని వ్యవసాయశాఖవారు, ఇరిగేషను శాఖవా చెప్పే సమస్య. దీనిని ఏ విధంగా పరిష్కారం చేస్తారో చూడాలి. విద్యుచ్ఛ ఉత్పత్తి విషయంలో ఇప్పుడుండే పరిస్థితికి ఉన్నతంగా తీసుకురావడానికి ప్రయ త్నాలు జరుగుతున్నాయి. అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఐ మనకు కావలసిన మేరకు ముందుకు వెళ్లడం లేదనేది స్పష్టం. విద్యుచ్ఛక్తి బో వారు తయారు చేసిన ప్రాజెక్టు ప్రకారం మన రాష్ట్రంలో మూడు ఎలక్ట్రి కోఅపరేటివ్ సొసైటీలు పెట్టారు. సిరిసిల్లలో ప్రారంభించారు. అది కంప్లీ అయినది. రిక్వైయిర్‌మెంటు స్థాయికి వచ్చారు. ఐతే మొదట 8 పైస ఉండేది ఇప్పుడు 14½ పైసలు డిమాండు చేయడం అన్యాయంగా ఉం ఈ మధ్యనే టారిఫ్ పెంచాము. మీకు వచ్చే మార్జిను మీ ఉంది కదా అంటున్నారు. మేము లెక్కలు వేసి చూసాము సిరిసిల్ల లెక్కలు చూడలేదు కాని అనకాపల్లి, రాయచోటి క్రొత్త సొసైటీలు వచ్చిన చోట్ల లెక్కలు తీస్తే పాత టారిఫ్ ప్రకారం 8 పైస చొప్పున లెక్క కడితే 6 లక్షలు మార్జిను ఉండేది. 14 1/2 పైసలు చొప్పు లెక్క కడితే నాలుగున్నర లక్షలు మాత్రమే మార్జిను వస్తున్నది. సుమా రెండున్నర లక్షలు తక్కువ వస్తున్నది. ఈ లెక్కన చూస్తే సొసైటీల మనుగ ఎక్కడ ఉంటుందనేది పెద్ద సమస్య. ప్రాజెక్టు రిపోర్టును బోర్డు వారు తయా చేసారు. దానిని ఏ బేసిస్ మీద తయారు చేసారో దానిని తిరుగదోడినట్లయితే అ నిలబడడం కష్టమైపోతుంది. ప్రాజెక్టు రిపోర్టు ప్రకారంగానైతే ఇన్‌స్టలేష నాడు కాస్టుమీద సంవత్సరానికి 8 శాతం డిప్రిసియేషన్ తీసి ఆ డబ్బు ఎంతై దానిపై 50 శాతం షేరు కాపిటలు 50 శాతం లోన్‌గా లెక్క కట్టుకోవాల ప్రాజెక్టు రిపోర్టు. ఈనాడున్న రేటు ప్రకారం లెక్క కట్టి చేయాలంటే అనకాపల్లి సొసైటీ లెక్కలు తీస్తే 14 లక్షలు పైబడి ఎలక్ట్రిసిటీ బోర్డుకు వా ఇవ్వవలసిన పరిస్థితి వస్తుంది. మరొకటి కూడా దృష్టిలోనికి తీసుకోవలసి ఉం అవి 15 సంవత్సరాల క్రితం వేసిన ట్రాన్స్‌ఫారమ్స్. పోల్స్, పోల్సుకు ఉ సిమెంటు దిమ్మలు చాలా చిన్నవి, పడిపోయేట్లు ఉంటాయి. చాలా గ్రామాల్లో కనిపిస్తాంటాయి. ట్రాన్స్‌ఫారమ్స్ మార్చడం విషయంలో కాని కెపాసిటీ మించిన కనెక్షన్లు ఇవ్వడంవల్ల గేజ్‌లు పనిచేయకుండా ఉండడం కాని అనకాప

సొసైటీలో రెండు లక్షల వరకు అదనంగా ఖర్చు చేయవలసి ఉంటుంది. ఇది స్పష్టం అది కౌంట్ లోనికి తీసుకోము అంటున్నారు. అదనంగా ఖర్చు చేయవలసి ఉంటుంది. హాండోవర్ చేసిన తరువాత 15 రోజుల తరువాత కరెంటుకు ఐనది మొత్తం చెల్లించాలి అంటున్నారు. కేంద్ర ప్రభుత్వంనుంచి రిలీజ్ కావాలి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి షేరు కాపిటలు రిలీజ్ కావాలి. అది వస్తే కాని కాదు. మేము అంగీకరిస్తున్నాం అన్నప్పటికి డిపాజిట్లలో నుంచి డిడక్టు చేసి ఇస్తాం అంటున్నారు. ఇది కూడా ఆలోచించవలసిన సమస్యగా ఉంది. ఐదు సంవత్సరాల ప్రాజెక్టు, ఇప్పటికి రెండు సంవత్సరాలు గడచింది. ఇప్పటికి ఎసెట్స్ హాండోవర్ చేసుకోడం జరగడం లేదు. ప్రభుత్వం ఐదు కండిషన్స్ ఆంగీకరించవలసి ఉండగా మూడు కండిషన్స్ అంగీకరించి రెండు కండిషన్స్ అంగీకరించవలసి ఉంది. ఒక కండిషన్ సగం అంగీకరించినట్లు ఉంది. మరొక దానికి రిప్లయి లేదు. ఈ రెండూ అంగీకరిస్తే తప్ప సెంట్రల్ కమిషను వారు ఫండ్సు రిలీజ్ చేయడం సాధ్యంకాదు. ఇవి కాక ఎలక్ట్రిసిటీ బోర్డు నుంచి వచ్చే సమస్యలు. ఇవన్నీ పరిష్కారం కానిదే ఈ సొసైటీలు ఎట్లా ఫంక్షన్ చేస్తాయనేది ఆలోచించాలి. నాన్ - ఫీషియలును చైర్మనుగా చేసినందుకు అభినందిస్తున్నాను. నాన్ అఫీషియల్సును వేసినప్పుడు ఈ రాష్ట్రంలోనేకాక ఇతర రాష్ట్రాలలో కూడా ఒక అభిప్రాయం ఉంది. నాన్ అఫీషియల్సును చైర్మనుగా వేసినప్పుడు సక్రమంగా పనిచేయలేదని ఒక అభిప్రాయం ఉంది. ఈ రకమైన ఇబ్బందులు అనేకం ఉన్నప్పుడు అధికారులైనా అనధికారులైనా చేయగలిగింది లేదు. ఫంక్షనింగు సరిగా ఉండదు. వీటిని దృష్టిలో పెట్టుకుని ఈ సంఘాలు సరిగా పనిచేసేటట్లు చూడాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఇరిగేషనుకు సంబంధించిన ప్రాధాన్యతను ప్రభుత్వం గుర్తించి రాష్ట్రానికి దేశం మొత్తానికి కూడా తిండి లభించడానికి ఎన్నో రకాలైన ప్రాజెక్టులను త్వరగా నిర్మించడానికి ప్రయత్నం జరుగుతోంది. గోదావరి జలాల గురించి తగాదా అట్లాగే ఉంటే ఎప్పటికి పూర్తిచేసుకోగలిగే వారమో తెలియదు. ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని పరిష్కార మార్గం తీసుకురావడం వల్ల ముందుకుపోయి దేశానికి ఆహార ధాన్యాలను సప్లయి చేయగలిగే అవకాశం వచ్చింది. ఇందుకు ముఖ్యమంత్రిగారిని ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మైనరు ఇరిగేషనుకు చేసిన కేటాయింపులు చాలా తక్కువగావున్నాయని అనుకుంటున్నాను. ఇంకా హెచ్చు మొత్తాలు కేటాయించి మైనరు ఇరిగేషను అభివృద్ధి చేయడానికి అన్ని విధాలా ప్రయత్నం చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

## NON-OFFICIAL BUSINESS

## NON-OFFICIAL BILLS.

### The Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1976

Sri V. Srikrishna:—Sir, I beg to move for leave to introduce the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1976. 11-30 a.m.

Chairman:—Motion moved.

(Pause)

Chairman:—The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1976."

The motion was adopted, and the Bill was introduced.

The Andhra Pradesh Co-operative Bank (Formation) Bill, 1976.

Sri V. Srikrishna;—Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative Bank (Formation) Bill, 1976 be taken into consideration.

Chairman:—Motion moved.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ వి. శ్రీకృష్ణ :— అధ్యక్షా, మన ప్రభుత్వము కోపరేటివ్ ఏక్టును సవరణలు అన్నిటి తోటి సమగ్రంగా ఒక బిల్లు తీసుకువస్తామని చాల రోజులనుంచి చెబుతోంది. ఈ మధ్య కొన్ని ఉపయోగ కరమైనటువంటి సవరణలు తెచ్చిన మాట వాస్తవమే. కాని అంత మాత్రంతో మన కోపరేటివ్ స్ట్రక్చర్ అంతా కూడా ప్రస్తుత కాలానికి సరిపోయినటువంటి పద్ధతులలో మన అవసరాలకి సరిపోయే పద్ధతులలో ఉండదు అనేది మాత్రం ముందు గమనించాలి. ఈ కోపరేషన్ మన ప్రజాస్వామిక ప్లానింగుకి ఒక ఇన్‌స్ట్రుమెంటుగా ఉపయోగపడుతుందనే విషయం సర్వత్రా అంగీకరించబడినటువంటి విషయమే. తరువాత మన సాంఘిక ఆర్థిక జీవితములో రెగ్యులేటు చేయడానికి ఒక రకమైన సాధనంగా ఉపయోగపడుతుంది అని కూడా మనకు తెలిసినదే ఇటీవలి కాలంలో ఇది చాల అభివృద్ధి చెందుతూ ఉంది. దీని కార్యకలాపాలు కూడా డైవర్సిఫై అవుతున్నాయి. అగ్రేరియన్ సెక్టారు క్రెడిట్ ఆపరేషన్ సాధారణంగా చాల విస్తృతంగా ఈ సంస్థ చేసినంతగా మరి ఏ ఇతర సంస్థ చేయడం లేదు. ఈ రోజున కేంద్రప్రభుత్వంనుంచి కూడా దేశం మొత్తంమీద సుమారు 2,650 రూపాయలు, లాంగ్ టరమ్, షార్టు టరమ్ మరియు మీడియమ్ టరమ్ లోన్సు కింద ఈ వేళ ప్రొడక్షన్ అవసరాలకోసం పంచిపెట్టడం జరుగుతోంది. ఇంత వైడ్ నెట్ వర్కు ఉండి ఈ రకంగా కోపరేటివ్ క్రెడిట్ క్రింద ఇస్తున్నప్పుడు దానికి తగిన పద్ధతులలో మనం స్ట్రక్చరల్ చేంజస్ కూడా తీసుకు రావడం అవసరం అయింది అని స్పష్టంగా గుర్తించాలి కన్స్యూమర్ కోపరేటివ్ సొసైటీస్ ఇంతవరకు కన్స్యూమర్ నీడ్స్ మాత్రమే చూసేవి. ఈ వేళ ప్రొడక్షన్ ఏస్పెక్టు కూడా కొంతవరకు టేకప్ చేస్తున్నాయి. కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ మొదలైనవి ప్రొడక్షన్ సైడుకి కూడా కొంతవరకు ఎక్స్‌పాండు అవుతున్న సంగతి కూడా మనం చూస్తున్నాము. మరొకవైపు డిస్ట్రిబ్యూషన్ మాత్రమే కాకుండా ప్రొక్యూర్‌మెంట్ ఆపరేషన్ కూడా కోపరేటివ్ సెక్టర్ ద్వారా చేయాలని ప్రయత్నం చేస్తున్న సందర్భములో మళ్ళి ఇప్పుడు ఇంటర్‌వీన్ అయి అవసరమైన సందర్భాలలో ఒకరకమైనటువంటి కనీస ధరలు రైతాంగానికి గ్యారంటీ

చేయాలనే ఆలోచన ఉన్నప్పుడు మనం సపోర్టు ప్రయిసు కోసం కూడా కోపరేటివ్ మూమెంటు టైమ్‌లీగా ఇంటర్‌వీన్ కావడానికి అవకాశం ఉండే పద్ధతిలో దాని యాక్టివిటీస్ కొంచెం విస్తృతం కావాలి. ఈ రకంగా డైవర్సిఫైడ్ యాక్టివిటీస్ మూమెంటు ఎప్పుడు అయితే ముందుకు వస్తుందో దానికి తగినటువంటి పద్ధతులలో మన సెటప్ కనుక లేకపోతే స్ట్రక్చరల్ చేంజెస్ కనుక లేకపోతే దీంట్లో అనేక రకాల ఇబ్బందులు ఉంటాయి. మన ఆబ్జెక్టివ్స్ సక్రమంగా నెరవేరని పరిస్థితి ఉంది అనే ఉద్దేశంతోనే నేను ఈ బిల్లు ప్రవేశ పెట్టడం జరిగింది. ఇప్పుడు మనం కోపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్ మీద ప్రోపర్ కంట్రోలు ఉంచి ఎకౌంటింగు అదీ చూడాలి. సెంట్రల్ మార్టుగేజి బ్యాంకు, ప్రయిమరీ ల్యాండు మార్టుగేజి బ్యాంకులు ఎపెక్స్ కోపరేటివ్ సొసైటీస్ స్టేట్ లెవెల్‌లో ఉన్నది. డిస్ట్రిక్టు కోపరేటివ్ బ్యాంకులు మల్టి లోకల్ లెవెల్ లో ప్రయిమరీ కోపరేటివ్ సొసైటీలు అని ఇన్ని రకాలుగా ఉండేప్పటికి వీటిమీద కంట్రోలు చేయడానికి కూడా ఒక్క కోపరేటివ్ డిపార్టుమెంటులో ఉండే సెంట్రల్ అథారిటీకి చాల కష్టంగా ఉంటుంది. ఇది అంతా డిప్యూజు అయిపోయే ఈ రకమైన పరిస్థితి ఉండకూడదు అని ప్రధానంగా నా అభిప్రాయం. కోపరేటివ్ బ్యాంక్స్ లో స్టేటు కూడా చాలా ఇంటరెస్టు తీసుకుని చాల షేర్స్ తీసుకుంది. ఎయిడ్ రూపకంగా గాని షేర్ల రూపకంగా గాని స్టేటువి కూడా చాలా షేర్స్ ఉన్నాయి. ఇవి అన్నీ దృష్టిలో పెట్టుకొని కోపరేటివ్ మూమెంటులో మనం ఒక కొత్త సెటప్ ఇవ్వాలనే ఉద్దేశంతో దీన్ని స్ట్రీమ్ లైను చేసి స్ట్రక్చరల్ ఛేంజెస్ చేసి క్రగా తీసుకురావాలనే ఉద్దేశంతోనే నేను దీనిని ప్రవేశ పెట్టడం జరిగింది. కాని రాష్ట్రంలో చాల సంఖ్యలో ఉన్న కోపరేటివ్ సొసైటీస్ ముఖ్యంగా అగికల్చరల్ ఫార్మర్స్ లాండ లెస్ లేబర్ ఆర్టిజాన్స్ ఇంకా ఇతర వీకర్ సెక్షన్స్ దానినుంచి పొందగలిగినంత బెనిఫిట్ పొందడం లేదు. ఇటీవల కొంచెం మెరుగు అయిన ప్పటికి తగినంత ఆ బెనిఫిట్ పొందకుండా మధ్యలో ఉన్న పలుకిబడి కలిగిన కొంత మంది ఇతరత్రా భూములు బాగా కలిగినటువంటివారు వాళ్ళు పెట్టుబడి కొట్టేస్తున్నారనే విషయంగూడా అనేక సందర్భాలలో వెల్లడి అయిన విషయమే. అందుచేత మనం ఇప్పుడు ప్రోగ్రెసివ్ స్కీములు ఇంప్లిమెంటు చేయాలి అన్నప్పటికీ కూడా దీనిని ఒక ఇన్‌స్ట్రుమెంటుగా పెట్టుకోవాలి అనుకుంటే ఇప్పుడు ఉన్న స్ట్రక్చరు మనకు ఉపయోగ పడదు అనేది దృష్టిలో పెట్టుకోవాలి. అందుచేత దానిని ఆలోచించి వెంటనే చేయాలి. ప్రభుత్వం కూడా ఈ బిల్లును ఆమోదించి తీసుకురావాలని నేను ముఖ్యంగా మనవి చేస్తున్నాను తరువాత లోకల్ లెవెల్ లోనూ పై లెవెల్ లోనూ కంపల్‌సరి ఎమాల్గమేషన్ జరగాలి. ఇన్ని పద్ధతులలో ఉండకుండా ఈ త్రి టైర్ సిస్టమ్ లేకుండా ఎపెక్స్ బాడీలు స్టేటు లెవెల్ రెండు లేకుండా తగ్గించాలి అనేది ఈ బిల్లు యొక్క పర్పస్. మొట్టమొదట సెంట్రల్, ఎపెక్స్ బాడీగా ఉన్నటువంటి స్టేటు లెవెల్‌లో లాండు మార్టిగేజి బ్యాంకు గాని తరువాత స్టేటు లెవెల్‌లో ఉన్నటువంటి కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు గాని డిస్ట్రిక్టులలో ఉన్నటువంటి డిస్ట్రిక్టు సెంట్రల్ బాంక్స్ గాని అట్లాగే లోకల్‌గా

ఉన్నటువంటి ప్రయిమరీ లాండు మార్టుగేజి బ్యాంకులుగాని మొత్తం అన్నీ గూడా ఒకే యూనిట్ క్రిందకువచ్చి, ఒకే బాడి క్రింద దీనిని స్టేటులెవల్‌లో ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ బ్యాంకు ఫార్మేషన్ బిల్లు అని నేను చెప్పినట్లుగా ఆంధ్ర ప్రదేశ్ కోఆపరేటివ్ బ్యాంకుగానే ఒక సెంట్రల్ ఆర్గనైజేషన్‌గా, ఎపెక్స్ బాడీగా చేయాలని నా బిల్లుయొక్క ఉద్దేశం. మన రిసోర్సెస్ అన్నీ దానిక్రింద పూల్ చేసి ప్రోపర్ మెథడ్‌లో దానికి బ్రాంచెస్ ఆర్గనైజ్ చేసి బ్రాంచెస్ ద్వారాగాని, క్రింద ఉన్న ప్రయిమరీ సొసైటీస్ ద్వారాగాని డిస్ట్రిబ్యూషన్ జరగాలిఅనేది ఈ బిల్లు యొక్క ముఖ్య ఉద్దేశమనీ చెబుతున్నాను. ఈ ప్రజంటు స్ట్రక్చరు లో రెండు పేరలల్ ఆర్గనైజేషన్స్ రన్ అవుతున్నాయి. ఎన్నో ప్రయిమరీ కోపరేటివ్ సొసైటీలు ఉండి, సెంట్రల్ కోపరేటివు బ్యాంక్స్ డిస్ట్రిక్టు లెవల్ లో ఉండి, తరువాత స్టేటు కోపరేటివ్ బ్యాంకులు ఉండి ఇవి షార్టు టరమ్, మీడియమ్ టర్మ్ లోన్స్ ఇచ్చేటటువంటివిగా ఆ ఇన్‌స్టిట్యూషన్ పనిచేస్తూ ఉంది. స్టేటులెవల్ ప్రయిమరీ ఎల్. ఎమ్.బి. సెంట్రల్, ఎల్. ఎమ్. బి. ఇవి రెండు లాంగు టరమ్ క్రెడిట్ ఇస్తున్నాయి. ఈ లాంగ్ టరమ్ క్రెడిట్‌కి, షార్టు టరమ్ క్రెడిట్‌కి, మీడియమ్‌షార్ట్‌టరమ్ క్రెడిట్‌కీ ఈ రకంగా డిఫరెన్షియేట్ చేస్తూ బాడీస్ అక్కరలేదు. ఈ రెండింటినీ కోఆర్డినేట్ చేస్తూ ఒకే దానిక్రింద తీసుకురావలసిన అవసరం ఉంది. తీసుకు రాకపోతే దీనివల్ల చాలా చిక్కులు ఉన్నాయి అనేది కూడా ముఖ్యంగా గుర్తించాలి. దీంట్లోనిజంగా పెద్ద చిక్కేవస్తుంది. ఏమిటంటే రిజర్వు బ్యాంకు నుంచి తక్కువ ఇంటరెస్టుతో డబ్బు తీసుకువచ్చి క్రిందికి తీసుకు పోయి ఫార్మర్స్‌కి వీకర్ సెక్షన్స్‌కి ఇవ్వాలనే లక్ష్యంతో మనం తీసుకు వస్తే ఈ మొత్తం వడపోత పోసి క్రిందికి పోయేటప్పటికి దీని కాస్టు పెరిగి ఇంటరెస్టు పెరిగి ఈ బెనిఫిట్ క్రిందికి వెళ్ళేసరికల్లా ప్రయిమరీ సొసైటీలో వారు లోన్సు ఇచ్చేప్పటికి ఆబెనిఫిట్ వారు పొందడం లేదనేది అందరికీ తెలిసిన విషయమే.

11-40 a m దీనిలో కొంత కమీషన్ సెంట్రల్ అపెక్స్ సొసైటీలు తీసుకొంటున్నాయి. జిల్లా లెవల్‌లో సెంట్రల్ బ్యాంక్స్ వారు కొంత పెర్సెంటేజి తీసుకొంటారు. అక్కడనుంచి ప్రైమరీ సొసైటీలద్వారా ప్రొడ్యూసర్‌కి వెళ్ళేటప్పటికి ఇంటరెస్ట్ చార్జెస్ పెరుగుతున్నవి. వాటిని తగ్గించాలనే ముఖ్యఉద్దేశమును గమనములో పెట్టుకోవాలి. సెంటరులో వున్న బాడీస్‌కి కొంత ఆదా కన్పించవచ్చు. వారు పైలావచ్చీసుగా ఖర్చు పెడుతున్నారు. ఒక్కొక్క పెర్సన్ ఇన్ ఛార్జి 20 వేల రూపాయలు అడ్వాన్సుగా తీసుకొని ఖర్చుపెట్టిన ఆపెక్స్ బాడీస్ వున్నాయి. ఒకరు తిరణాలు చేసుకొంటున్నారు. వేల రూపాయలు ఖర్చు పెట్టే పరిస్థితి జరుగుతున్నది. ఒక సొసైటీలో రాత్రిపూట పెర్సన్ ఇన్‌ఛార్జి వచ్చేటప్పటికి తాగి తందనాలు ఆడుతున్నారట. ఇదేమిటి అంటే మీరు త్రాగే సీసాలేకదా, మీరు లేరు కాబట్టి మేము త్రాగాము అని చెప్పుకొంటున్న పరిస్థితులు ఉన్నాయి. వీటిని ఒక హద్దులో పెట్టాలి. పైలా పచ్చీసుగా ఖర్చు పెడుతున్నారు. జిల్లా లెవల్‌లో ఓవర్ హెడ్ ఛార్జెసు పెరగడముతో ప్రైమరీ సొసైటీలు ఎక్కువ భరించవలసివస్తున్నది. ఈ ఓవర్ హెడ్ ఛార్జెస్ లేకుండా వీటన్నింటిని

అమాల్గమేట్ చేసి ఒకేయూనిట్ క్రింద నడిపే ప్రయత్నము చేయాలని మనవి చేస్తున్నాను. ఇంటర్ మీడియర్ బాడీని రద్దు చేయాలి. హైరేట్ ఆఫ్ ఇంటరెస్ట్‌ని తగ్గించాలి. ఈ క్రెడిట్ అంతా ఒక ఛానల్ ద్వారా పోవాలి అనేదాన్ని ప్రభుత్వము అంగీకరిస్తుందనుకొంటాను. ఇప్పుడు మనము తీసుకొనే ప్రోగ్రామ్స్ అన్ని అమలు కావడానికి ఈ స్ట్రక్చర్‌లో మార్పు చేయాలని కోరుతున్నాను. ఇవన్నీకలిపి వీటి అసెట్స్ ఒకచోట చేరిస్తే కమర్షియల్ బ్యాంక్స్‌కి వున్న స్టేటస్ దీనికి రావడానికి అవకాశము వుంటుంది. దీనిని ఉపయోగించుకొని రిజర్వ్ బ్యాంక్ నుంచి లోను తెచ్చుకొనే అవకాశం వుటుంది. వాల్యూమ్ ఆఫ్ బిజినెస్ పెరిగే అవకాశము ఉంటుంది. దాని స్టేచర్ పెంచాలనేది నా ఉద్దేశ్యము. క్రెడిట్ ఇన్‌స్టిట్యూషన్స్ లోన్స్‌ని ఇస్తున్నాయి. అగ్రికల్చరిస్ట్స్‌కి రీపేయింగ్ కెపాసిటీ ఉందా. రిక్వైర్‌మెంటు ఏమిటనేది చూసుకోకుండా, ఒకరికి మరొకరికి కో ఆర్డినేషను లేకుండా ఇవ్వడం జరుగుతున్నది. ఒకరే నాలుగుచోట్ల అప్పు తీసుకొనవచ్చును. దానివల్ల వసూలు చేయడంలో ఇబ్బంది వస్తున్నది. లాంగ్ టరమ్, మీడియమ్ టరమ్, షార్టు టరమ్ క్రెడిట్ రైతులకు యిచ్చేటప్పుడు తప్పనిసరిగా ఒకే ఏజన్సీనుంచి ఇవ్వడం అవసరము. ఏ ఏజన్సీకి ఆ ఏజన్సీ ఇండిపెండెంటుగా ఫంక్షను చేయకుండా కో ఆర్డినేటెడ్‌గా పనిచేస్తే లోను రికవరీస్‌కి అవకాశం వుంటుంది. ముందు ముందు ఈ డిస్ట్రిబ్యూషన్‌ని ఎక్స్‌పాండ్ చేయవలసిన అవసరము వుంది. రైతులకు కావలసిన వస్తువులను, పరికరాలను సప్లయి చేయడానికి ఛానెల్‌గా ఉపయోగించుకొనవలసిన అవసరం వుంటుంది. ఆ రకముగా ఎక్స్‌పాండ్ చేయడానికి దీని స్కోప్ పెంచాలి. ఒకే సింగిల్ ఏజన్సీ క్రింద ఈ కో ఆపరేటివ్ క్రెడిట్ సిస్టమ్‌ని తీసుకు రావాలనేది నా ఉద్దేశం. క్రిందిలెవెల్ వరకు అమాల్గమేట్ జరిగేటప్పటికి ఖర్చులు లేకపోయేటప్పటికి వాటి ఫైనాన్షియల్ పొజిషన్ పెరుగుతుంది. వయబుల్ యూనిట్స్‌కావడానికి అవకాశం వుంటుంది. వయబుల్‌గా లేనిచోట వయబుల్‌గా తీసుకురావడానికి, క్రింది లెవల్‌లో వయబుల్‌గా చేయడానికి అవకాశము వుంటుంది అనేది దృష్టిలో పెట్టుకోవాలి. స్టేటు లెవెల్‌లో ఒకే ఎపెక్స్ బాడీగా తీసుకు వచ్చిననాడు జిల్లాలెవెల్‌లో వున్న సెంట్రల్ బ్యాంక్స్ ప్రైమరీ లాండ్ మార్ట్ గేజి బ్యాంక్స్‌వాటి బ్రాంచీలుగా వుండి ఒక నెట్‌వర్క్‌గా వుండి ఫంక్షన్ చేసే అవకాశం వుంటుంది. అమాల్గమేట్ చేయటములో ఆలస్యము చేస్తే మనము అనుకొంటున్నట్లు క్రెడిట్ ఫెసిలిటీస్ అందించలేము. ఈ బిల్లు అవసరాన్ని గుర్తించి ప్రభుత్వము ఆమోదించాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

Sri Ch. Parasuram Naidu (Parvathipuram) :—Sir, with all due respects to the experience and wisdom of my good friend, I am not able to agree with him as to the principle involved or the convenience or advantages that can be derived out of this concentration of all cooperative power in one institution at Hyderabad. Now we are in an age where it is being conceived that the principle of cooperation shall be a substitute for the other types of socialism. Gandhian cooperative socialism is sought to be made into a different civilisation itself; there are other civilisations too like the capitalist civilisation and the communist civilisation; whatever be the hues and colours

thereof. Now regarding the Gandhian socialism it is a broad texture in between, not accepting either but with a view to democratise the institutions and to enable the people to come together by way of cooperative effort in order to support each other in the development and in catering to the welfare of all people, specially the common man and the weaker man, a particular is sought to be evolved. We know that in the smaller countries like Scandinavia, this co-operative system has really enveloped the entire society and state apparatus and so is not as though this principle of concentration should be substituted for the principle of decentralisation and democratisation. We have accepted and we have been all the while advocating that there shall be decentralisation and democratisation. Now sir, as it is, there is a working arrangement which is going on and no doubt there are certain evils and wrong doings by the personnel who are managing these societies. There are certain non-officials too who are not really acting up to the standards that the cooperative principle requires. In fact, the cooperative principle carries with it certain weaknesses also. Human nature being what it is, there is bound to be some laxity in the working and some want in the working of these institutions. What is therefore required is intensive supervision and examination and intensification of supervision departmentally. Now we know there are industrial co-operative societies, there are agro-industrial societies, there are excise societies, there are marketing societies dealing with fertilisers etc. There are mini and major superbazars and then there are irrigation societies. All these dealing with the various needs of the people are doing something good. It is not as if they are total failures. Now as my good friend in the preamble of the Bill itself says- we need not go into the entire Bill- the preamble says that it is a Bill for the formation of the Andhra Pradesh Cooperative Bank by amalgamation of the Andhra Pradesh Cooperative Central Land Mortgage Bank, the Andhra Pradesh State Cooperative Bank, all the primary cooperative land mortgage banks and all the cooperative central banks in the State. So there will be one cooperative body at the State level. Now as it is, there is one Central Land Mortgage Bank at Hyderabad, there are primary land mortgage banks in the taluks, even so already the administration has become unwieldy; the Central Land Mortgage Bank is not able to really cater efficiently and quickly to the needs of the people. There are branch offices also, for example, there are branch offices at Vizianagrm and Srikakulam.

But with all that they are not able to respond to the needs of the people as much or as early as is necessary. When this is our experience and we know that the Collector's office itself is not able to respond to our needs with all this machinery and with all the control that the Ministry has how can we have all of these bodies to be linked together into one administration, On the other hand, the real thing is that there shall be division of labour, division of finances, decentralisation of these finances and resources to the Centre, to the Apex Bank or whatever it is. Therefore, insted of one Registrar of Co-operative Societies sitting at Hyderabad and having monarchical control

over all these societies, there shall be several Registrars of Co operative Societies

No doubt, the Act provides that although the Government appoints one Register of Co-operative Societies, still the Deputy Registrar can be empowered with the powers of Registrar and the Joint Registrar can be empowered and various other Officers can be empowered. But still the final control, the final supervision, the final authority is the Registrar of Co-operative Societies. That certainly is leading to laxity of surpervision. What is required is concentrated auditing, concentrated supervision and for that purpose let all the Agro-industries societies and marketing societies and other societies which deal with agriculture be under one Registrar of Co-operative Societies. They can have an Auditing Department of their own. They can have their supervisory system. These bodies can be made to work equally and ably. What is therefore necessary is the decentralisation of the administration and not concentration of administration.

After all, there are six persons in charge or so now: I know. most of these people are devoting themselves to the work of the banks as much as they can and to the best of their ability and capacity. Inspite of that the conveniences of the people have not been ably served. No doubt, we also are oppressed with the thought that we see often, we experience both in the House and in the Committees, huge misappropriation, much abuse and laxity of dealing with these things leading to oppression. What is the remedy? The remedy is not the exinction of all these things but provision of decentralisation, democratisation of the administration and more concentration by way of division of labour, by way of division of authority. Therefore, Sir, I am not able to agree with my good friend in the sponsoring of this Bill. On the other hand, we have to still spread these societies. Either there shall be a communist society or there shall be a socialist society or in between there is no other thing except the Co-operative Societies spread with very many activities of these societies functions of these societies. When this is so enveloping, it is not one bank alone that can serve. Different aspects of life will have to creep into different sections and each section must go on functioning under one Registrar, call him the Registrar, call him the highest functionary, whatever be the name. They must be able to go on with concentrated supervision and auditing. But the unfortunate thing is that misappropriations are many. That is because we are weak. That is a national weakness.

Sri V. Srikrishna :—National requirement.

Sri Ch. Parasurama Naidu :— How can I say national requirement. Even if my friend, with all his knowledge and experience says I cannot. Thank you.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—అధ్యక్షా, ఈ బిల్లును నేను బలపరుస్తున్నాను. బ్యాంకులనుండి సెంట్రలైజ్ చేసి వర్క్‌ను అందరకూ పంచిపెట్టి, రెస్పాన్సిబిలిటీని

వంచి ఎఫెక్టివ్‌గా వర్క్ చేయించటానికి వేరు వేరు బ్యాంక్స్ పెట్టారు. సెంట్రలైజ్ చేసే పద్ధతి వుండకూడదనేది ఎప్పుడో రాజగోపాలాచారిగారి రోజుల్లో వచ్చింది. గవర్నమెంటు సెంట్రలైజేషన్ తగ్గించాలని, ఆఫీసులు వేరు వేరు ప్రాంతాలకు మార్చాలని రాజగోపాలచారిగారి టైమ్‌లో వచ్చింది. కాని అప్పుడది అమలు జరగలేదు. ఈనాడు సెంట్రలైజేషన్ పెరుగుతున్నది. డిసెంట్రలైజేషన్ వైపు గవర్నమెంటు చూడటం లేదు. వివిధ డైరెక్టరేట్స్‌కు సంబంధించిన ప్రాంతాలు ఎక్కడెక్కడ వున్నాయో అక్కడకు మార్చాలని—ఉదాహరణకు ఫిషరిస్‌కు సంబంధించి కాకినాడ, మచిలీపట్నంలో ఎక్కువగా వుంటాయి కాబట్టి ఆ ప్రాంతాలకు మార్చాలనీ, అట్లాగే వ్యవసాయానికి సంబంధించి సర్కార్స్‌కు, మైన్స్‌కు సంబంధించి రాయలసీమకు మార్చాలని ఒకప్పుడు మూవ్ వుండేది. హైదరాబాదులోనే అన్ని ఆఫీసులు వున్నాయి. ఒకప్పుడు కలెక్టరుకు కొద్ది అధికారాలు వుండేవి. ఇప్పుడు అన్ని భాగాలూ కలెక్టరుకు ఇస్తున్నాము. సెంట్రలైజేషన్ వైపే గవర్నమెంటు ఎక్కువగా మొగ్గుతున్నది. బ్యాంకుల విషయంలో ఎందుకు ఎక్సెప్షన్ వుండాలో అర్థం కావడంలేదు. సెంట్రలైజేషన్‌వల్ల ఎంత హాని వచ్చిందంటే హైదరాబాదులో జనాభా విపరీతంగా పెరుగుతున్నది. వారికి సరిపడా నీరు లేనందువల్ల సింగూరు ప్రాజెక్టు కట్టి నీరు తేవాలనుకుంటున్నారు. సింగూరు ప్రాజెక్టు కట్టటం వల్ల 80 గ్రామాలు, 50 వేల ఎకరాలు మునిగిపోతాయి. సెంట్రలైజేషన్ వల్ల ఈ అనర్థం వచ్చింది. గవర్నమెంటు పాలసి మోర్ సెంట్రలైజేషన్‌గా కన్పిస్తున్నది కనుక బ్యాంక్స్ అన్నిటిని కూడా సెంట్రలైజ్ చేయవలసివుంది.

12-00Noon మరొక కారణము కూడా యీ సెంట్రలైజేషన్ విషయములో కనిపిస్తున్నది. ఎందుకు సెంట్రలైజేషన్ చెయ్యాలని అంటె కోఆపరేటివ్ అంటే మనకు తెలుసు. దీని పేరుతో మిస్‌మేనేజ్‌మెంటు, మిస్ అప్రాప్రియేషన్ కరప్షన్ అనేవి ఆటోమేటిక్‌గా వస్తున్నవి. లతులలో తప్ప వేలలో దుర్వినియోగము చేసేవి ఒక్కటి కూడాలేదు. ఇంత మిస్ అప్రాప్రియేషన్ జరిగిన తరువాత సెంట్రలైజేషన్ చేస్తే ఒకచోట యిది కొంచెం తగ్గేందుకు అవకాశము ఉంటుంది. ఎలక్టు చేయబడిన వారు ఎవరికి నచ్చిన వారిని వాళ్ళు వేసుకొనడము కాకుండా అధికారులు వారికి తోచిన వారిని నామినేట్ చేయడము జరుగుతోంది. వారు యీ మెంబర్సుకు అజమాయిషీ చేసుకునేందుకు జిల్లాలలో, తాలూకాలలో పెట్టే సెంటర్లు ఒకచోట ఉండి ఒకరిమీద మరొకరి అజమాయిషి ఉంటే బాగుంటుందని యీ అధికారుల అభిప్రాయము. బ్యాంకులు ఎందుకు ఎంకరేజ్ చేయడములేదు. కోఆపరేటివ్ సొసైటీలు గాని గవర్నమెంటుకు ఉపయోగపడుతున్నాయా? ఎలక్షన్‌లలో ఏవో కారణముతో పోస్టుపోను చేస్తుంటే ఎక్కువగా పెర్సనల్ యిన్‌చార్జిగా నామినేట్ చేసుకోడానికి యీ బ్యాంకులను పొలిటికల్‌గా అధికారములో ఉన్నవారు స్టెబిలైజ్ చేసుకోవడానికి వీనికి ఒక ఇనిస్ట్రిమెంటుగా ఉపయోగించుకుంటున్నారు. ఒక అధికారి యొక్క ఇన్‌ఫ్లూయన్స్ తగ్గడానికి యీ సెంట్రలైజేషన్ చేయడము చాలామంచిది. ఇటు సహకార సంఘాలు, వినిమయదారుల సహకార సంఘాలు, జిల్లా సహకార

సంఘాలు, వ్యవసాయ మార్కెటింగు సంఘాల క్రిందకు వచ్చే సొసైటీలు చాలా ఉన్నాయి. అవన్నీ విలీనం చేసి కేంద్రీకరణం చేస్తే లోప భూయిష్టమైన నిర్వహణ, నిధుల దుర్వినియోగం. లంచగొండితనం అనేవి చాలా తగ్గడానికి అవకాశాలు ఉన్నాయి. ఇవన్నీ బ్యాంకులకు మాత్రం పరిమితం చేశారు. సహకార సంఘాలు ఈ ఆర్బిటరీ లోనికి వచ్చినట్లు కనబడడంలేదు. వీటిని ఎయిమ్సు అండ్ ఆబ్జక్ట్సుగా తీసుకున్నట్లు అయితే జిల్లా సహకార సంఘాలు, వ్యవసాయ సహకార సంఘాలు, యీ సూపర్ బజార్లను కూడా యిందులో కలిపితే బాగుంటుంది. ఈ సహకార సంఘాల దురదృష్టం ఏమిటంటే అటు సామ్యవాద దేశాలలో గాని మన దేశములో యీ సహకార విధానం ప్రవేశపెట్టడం జరిగింది. కాని యిందులో జరుగుతున్న దుర్వినియోగం మరొక శాఖలో జరగడం లేదు. సహకారం అని ఉన్న ప్రతీచోట కూడా లంచగొండితనం వెంటనే అనుసరించి ఉంటుంది. కాబట్టి జిల్లా సహకార సంఘాలను కూడా యీ కేంద్రీకరణలోనికి తీసుకొని వస్తే బాగుంటుంది. కోపరేటివ్ సొసైటీలకు, వ్యవసాయ మార్కెటింగ్ సొసైటీలకు ఈ మధ్య పర్సన్ ఇన్‌చార్జిలను వేశారు. కొందరిని నామినేటు చేయడం జరిగింది. ఈ మధ్య గుంటూరులో వ్యవసాయ మార్కెటింగు సొసైటీలో ఒక విషయం జరిగింది. ఈ వ్యవసాయ సహకార సంఘాల చట్టంలో ఒక ఎనామలీ ఉన్నది. ఏలెక్టడు ప్రతినిధులు, నామినేటెడు ప్రతినిధులు అనేవారు ఈ సొసైటీలలో ఉంటారు. ఈ సిస్టమ్ ప్రకారం యీ సొసైటీల్లో ఎలెక్టెడు మెంబర్సుకంటే నామినేటెడ్ మెంబర్సు ఎక్కువగా ఉండటం ఈ కోపరేటివ్ ఆక్టులో తప్ప వేరొక ఏక్టు దేనిలోను లేదు. ఈ సిస్టం వ్యవసాయ మార్కెటింగు సొసైటీస్‌లో మాత్రమే ఉన్నది. ఇది చాలా దారుణమైన విషయం. ఈ విషయాన్ని నేను ఎప్పటికప్పుడు ప్రభుత్వము దృష్టికి తీసుకొని వస్తున్నాను. నామినేషన్ సిస్టం పెడితే మనం యిష్టం వచ్చిన మనుష్యులను మనం వేసుకోవచ్చును అనుకుంటున్నారు. అది మంచిది కాదని మనవి చేస్తున్నాను. ఆ పద్ధతి ఎంతవరకు పోతున్నదంటే, మా గుంటూరులో ఒక మెంబరు ఏలెక్టు కావడానికి ప్రయత్నించి వోడిపోయి, ప్రొడ్యూసర్సు తరఫున నామినేట్ చేయబడి చైర్మన్ అయినాడు. దీనిని ప్రభుత్వం ఎట్లా సహిస్తూ ఊరుకుంది. వ్యవసాయ మార్కెటింగు సొసైటీలలో ఎటువంటి దారుణాలు జరుగుతున్నాయో తమకు తెలుసు. మరి ఏమి జరిగినా ఒక సంవత్సరం పండగ జరిగినా జరిగినట్లే అని ప్రభుత్వం వారు భావిస్తున్నట్లుగా ఉన్నది. మరి ఏన్నో సంవత్సరాల నుంచీ పరిపాలన చేసినప్పుడు యీ సంవత్సరములో చూసుకుంటే చాలు, తరువాత మగల చూసుకోవచ్చు అనే భావంతో ఉన్నారు. ఒక సంవత్సరం అయితే చిన్న పండగ, రెండు సంవత్సరాలు నామినేటు చేస్తే మరికొంత ఎక్కువ పండగ, 10 సంవత్సరాలు నామినేటు చేస్తే పెద్ద పడంగ యీ మెంబర్సు జరుపుకుంటన్నారు. ఇవన్నీ ఎందుకంటే నాయకులకు స్వాగతం చెప్పాలి. నాయకుల పిల్లలు వచ్చినా స్వాగతం చెప్పాలి. గుంటూరులో రేపు బ్రహ్మాండమైన ఉత్సవం ఒకటి జరగబోతోంది.

శ్రీ సి.హెచ్. వెంకట్రావు :—అధ్యక్షా, యీ ప్రసంగం కోపరేటివ్ బిల్లుకు సంబంధం ఏమిటి ?

శ్రీ ఎన్. వెంకటరత్నం :—ఎందుకు యీ విషయం చెబుతున్నానంటే యీ స్వాగతోత్సవాలకు ఖర్చులుపోగా కావలసిన మొత్తాలు యీ సొసైటీల నుండి రాబట్టుకోవాలి. అట్ల యీ మెంబర్లు యీ సొసైటీ ఖర్చులు పెంచేస్తున్నారు. దానికోసం యీ సొసైటీ ఖర్చులు పెంచేస్తున్నారు, దానికోసం యీ సొసైటీల డబ్బులు ఖర్చుకాకుండా, స్వంత డబ్బు పెట్టే మనుష్యులను గురు చూసుకొందుకు యీ నామినేషన్ పద్ధతి పెట్టేరనిపిస్తున్నది. ఉద్యోగులలో అవినీతి తగ్గడానికి యీ ప్రొవిజనను యీ కోపరేటివ్ యాక్టులో సవరించాలని కోరుతున్నాను. The provisions of the Act shall effect not withstanding anything contrary to the A.P. Co-operative Central Bank .... ఈ యాక్టులో ఉన్నదానికి యీ రైటును రిపీల్ చేయాలని కోరుతున్నాను. లేకపోతే యీ ఎలెక్టెడ్ మెంబర్సుకన్నా యీ సొసైటీస్‌లో నామినేటెడ్ మెంబర్సు ఎక్కువ అవుతారు. అందులో నాన్ అఫిషియల్సు రిప్రజెంటేషన్ యిచ్చారు. ఎక్కడెక్కడ కాన్‌ఫ్లిక్టు వస్తుందో అక్కడ ఆలోచించి యీ యాక్టును సవరిస్తే బాగుంటుంది. ఈ బిల్లును ప్రభుత్వంవారు ఒప్పుకోకపోవడానికి వేరే కారణాలు ఉంటే తప్ప, దీనిని ఒప్పుకోవడంలో చాలా సమంజసంగా ఉంటుంది. కాబట్టి దీనిని సపోర్టుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

Sri A. Sriramulu :—Mr. Deputy Speaker Sir : I rise to extend my full support to this Bill moved by my friend Sri V. Srikrishna, I congratulate him because he has come up with a measure which is the need of the hour. In fact, the Government might have contemplated the time. Mr. Ch. Parasurama Naidu has brought in things which are not contained in the Bill. Various types of civilizations, politcal phylosophies and ideologies, we are not concerned. This Bill has a very limited purpose, the purpose being to reorganise and streamline the Cooperative Banking system. Who is connected with this system ? The farmer and the rural man the Bank. These twn agencies are connected with the entere banking activity and mangemant.

Between these two, there are so many intermediary agencies which are absolutely unwarranted, unjustified and uncalled for The most modern thinking in regard to streamling the administrative or business organisational system is to eliminate the intermediary agencies and unless we take steps to eliminate intermediary agencies we are not going to ensure speed,. efficiency and less cost. This intermediary agency is adding to the cost and leading to malpractices and is also resulting in delay, To elimnate these three things, the only course is to consolidate all these institutions and not allow proliferation and have an effective controlling agency. That is the limited purpose of this Bill and I would request the hon. Members not to see anything more than this. The whole thing will have to be stremlined, because the existing practice which has been in vogue is giving scope for several mal-practices, has proved inefficient has not been

delivering the goods, has not fulfilled the purpose for which the system was designed and so this system will have to be overhauled.

Coming to centralisation and decentralisation—let us not get swayed by these words. These words have got a limited context and they can be interpreted according to the circumstances for example, a centralised business like Batas, perhaps, is the most efficient managed concern in the world. It has got shops not only in this country. but throughout the word. If we are to be guided by one particular person which is centralised and which has got branches throughout the world we shall not be doing justice. That is why the word centralisation and decentralisation will have to be understood, interpreted, depending upon our needs, experience and circumstances that prevail in a particular field. So, I would straightaway, whithout taking more time of this House, appeal to the Congress Party, because it is in conformity with the declared objectives of Congress party, it is in consonance with the recent proclamations of taking credit to the doors of the farmer in the remote areas, it is also aimed at reducing the cost of eliminating mal-practices and corrupt practices and as such the Congress party should not hesitate, on the other hand, they, should welcome this Bill and while making this request to the Congress party I whole-heartedly support this Bill.

శ్రీ సి.వి.కె. రావు :—అధ్యక్షా మహాశయా, ఈ బిల్లు ఒక మెకానికల్ దృక్పథంతో వచ్చినటువంటి బిల్లుగా కనిపిస్తున్నది. లాండు మార్టిగేజి బ్యాంక్సు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్సు, స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్సు, ఇవన్నీ ఎమల్గమేట్ చేయమని ఇది తీసుకొని వచ్చారు. కోఆపరేటివ్ సొసైటీల ఫార్మేషను ఏ సూత్రం పైన ఆధారపడి ఉందో దానికి విరుద్ధంగా ఇది ఉందని నేను భావిస్తున్నాను. కొంత చైతన్యవంతమైనటువంటి వ్యక్తులు వారికి అవసరమైనటువంటి సొసైటీని నిర్మాణం చేసుకుంటారు. ఫలానా సొసైటీని నిర్మాణం చేసుకోకూడదు, ఫలానా సొసైటీని నిర్మాణం చేసుకోవాలనేటటువంటి డిక్టేట్ వచ్చినట్లయితే అది కొంచెము టోటాలిటేరియన్ దృక్పథంలోకి పోతామేమో ? ఇప్పుడే చాలా అనుభవిస్తున్నాము. కాంగ్రెస్ నాయకులు ఎక్కడ నేర్చుకొన్నారో కాని ఈ టోటాలిటేరియన్ దృక్పథం చాలా దూరానికి పోతున్నది. ఇది అంతా ఒక మనిషి క్రింద, ఒక సంస్థ క్రింద, ఒక మనిషి చెప్పుచేతల క్రింద ఉండకూడదు. ఇప్పుడు మనం నలిగిపోతున్నటువంటి పరిస్థితులలో గ్రుడ్డిగానో, మెల్లగానో, కుంటిగానో ఉన్నటువంటి బ్యాంకింగునంతా ఒక విధంగా ఉండాలనే ఉద్దేశం ఎందుకు పుట్టిందో నాకు అర్థం కావడం లేదు. అయితే నేను ఒకటి సంతోషిస్తున్నాను. అసలు బ్యాంకింగు విధానంలో కోఆపరేటివ్ బ్యాంకింగు ఒక రకమైన బ్యాంకింగు. 10 మంది కలసి ఒక అర్బన్ బ్యాంకు పెట్టుకుంటారు. 10 మంధి కలసి రూరల్ బ్యాంకు పెట్టుకుంటారు. 100 మంది కలసి ఒక స్టేట్ బ్యాంకు పెట్టుకుంటారు. స్టేట్ బ్యాంకు ఒకటి ఉంది. స్టేట్ బ్యాంకు క్రింద

బ్రాంచెస్ ఉన్నాయి. మిగతా పర్పసెస్‌నుబట్టి. ఆబ్జెక్టివ్స్‌ను బట్టి లాండు మార్టిగేజ్ బ్యాంక్సు ఉన్నాయి. ఏరియాలనుబట్టి డిస్ట్రిక్టు సెంట్రల్ బ్యాంకు ఉంది. రిజర్వు బ్యాంకు, సెంట్రల్ బ్యాంకు-ఇలాగ నేషనలైజ్డ్ బ్యాంక్సు ఉన్నాయి. అవే ఇలాగ చేయాలని పూనుకోలేదు. శ్రీమతి ఇందిరాగాంధిగారే సాహసించి ఇవన్నీ తీసిపారవేసి ఒకేఒక బ్యాంకు క్రిందకు వచ్చేట్లు చేయడానికి పూనుకోలేదు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంకు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఉన్నాయి. అని సెంట్రల్ బ్యాంకుగా ఎందుకు అభివృద్ధి కావడం లేదు. దాని ఆబ్జక్ట్సు ఎందుకు నిర్వర్తించడం లేదు. శాసనం లేక కాదు. దానిలో ఉన్నటువంటి సభ్యులు దానిని లీడింగుకు తీసుకుని వచ్చేటటువంటి ఫంక్షనరీస్‌కు పూనుకోలేదు. అయితే ఎమల్గమేట్ దానివల్ల అయింది, అంటే నేను ఒప్పుకోను నిజానికి పుల్లచేయి తీసి ఎడమ చేయి పెడితే బాగుంటుందని అన్నట్లుగా ఉంటుందని నేను భావిస్తున్నాను. ఇప్పుడు ఆంధ్రా బ్యాంకు లాంటివి అనేకమైన ప్రయివేటు బ్యాంక్సు వున్నాయి. అవన్నీ రాణిస్తున్నాయి ఉన్నటువంటి పరిస్థితులలో కోఆపరేటివ్ బ్యాంకింగు అభివృద్ధి కావాలి అంటే ఇది అంతా కోఆపరేటివ్ లైన్సులో తీసుకురావాలి. పర్పస్ అంతా క్రెడిట్సు ఇవ్వడమే కదా. అగ్రికల్చరల్ ఆపరేషన్సుకు, క్రాప్స మార్కెటింగు చేసుకోడానికి, క్రాప్సు మార్కెటింగు చేసుకొనడానికి, మిడియం టరం లోన్సుకు లాంగ్ టరం లోన్సుకు ఫర్టిలైజర్సు కొనుక్కొనుటకు ఇవ్వడానికి ఇవి ఉద్దేశించబడినవి. ఈనాడు దీనిని ఇనీషియేట్ చేసిన నా మిత్రుడు ఇవి లోన్సు ఇవ్వడంలో సక్రమంగా నిర్వర్తించడం లేదని అంటే దానికి గల కారణాలు ఏమిటో చెప్పాలి. దీనికి ఫైనాన్సు తక్కువ అయితే రిజర్వు బ్యాంకునుండి, ఇతర బ్యాంకులనుంచి, ప్రభుత్వమునుంచి, రావాలి. అందుచేత ప్రభుత్వమే ఫైనాన్సియల్ రిసోర్సెస్ కలుగజేయాలని చెప్పవలసి ఉంటుంది. ఇది అందుబాటులో లేదని అంటే అడ్మినిస్ట్రేషన్ లోపమన్నమాట. వారికి కావలసిన కులానికి, వారికి కావలసిన వర్గానికి, వారికి కావలసిన మిత్రునికి ఇచ్చే పరిస్థితి ఉంటే ఆ లోపాన్ని మనం దిద్దవలసి ఉంటుంది. ఇవన్నీ కలిపివేస్తే చీపర్ క్రెడిట్ ప్రొవైడ్ చేస్తాయి అంటే-చీపర్ క్రెడిట్ ఎక్కడ ఉంటుంది? తక్కువ ఇంట్రెస్టు తీసుకుంటే చీపర్ క్రెడిట్ అవుతుంది. పోటీ అంటే బ్యాంకింగు పోటీ కారా. ఇక్కడ జరిగేటటువంటిది ఒకటి ఉంది. డిస్ట్రిక్టు బ్యాంకు ఈనాడు స్టేట్ బ్యాంకు అప్పు ఇస్తున్నది. దానికి వచ్చేటటువంటి డబ్బు దానికి వచ్చేటటువంటి ఇంట్రెస్టు వీరికి అందజేసేటట్లు వ్యవహారం చేస్తే బాగుంటుంది కాని ఇప్పుడు దీనిని తీసుకొనిపోయి లాండు మార్టిగేజి బ్యాంకుతో ముడి పెడితే మంచిది కాదు. ఒకటి అంగీకరించవచ్చు. ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుకు డిస్ట్రిక్టు సెంట్రల్ బ్యాంక్సు ఉన్నాయి. వీటికి అన్యోన్యత ఎట్లాగ ఉండాలో ఆలోచించి చేయవలసి ఉంటుంది. క్రెడిట్ సప్లయిలోను, లోన్సు డిస్ట్రిబ్యూషనులోను తక్కువ ఇంట్రెస్టు చార్జి చేయడంలోను ఆలోచించి తగు చర్యలు తీసుకోవాలి. అందుచేత ఇప్పుడున్నటువంటి వీటి పరిధి ఎక్కువ డబ్బు ఇవ్వడం. వీరికి వచ్చే మార్గం సుమార్గం చేయవలసి ఉంటుంది.

తక్కువ ఇంట్రెస్టుకు చూడవలసి ఉంటుంది షార్టు టరం అగ్రికల్చర్ లోన్సు లాంగ్ టరం లోన్సు, మీడియం టరం లోన్సు ఉన్నాయి. ఇంకా వివిధ కార్యక్రమాలకు కాని మార్కెటింగు కార్యక్రమాలకు కాని ఉన్నాయి, అటువంటప్పుడు ఇది ఎందుకు వచ్చిందో నాకు తెలియదు దీని ఉద్దేశ్యం అది అన్నమాట. అందులో నా మిత్రులు ఉద్దేశ్యం చాలా గమ్మత్తుగా ఉంటుంది. అమాయకంగావుండి దానిలో కొంచెం యిముడుస్తూ ఉంటారు ఉద్దేశ్యం చూస్తే సెంట్రల్ మార్టుగేజ్ బ్యాంకును ఎబాలిష్‌చేయాలని. చేస్తే చేసివేయవచ్చు నాకు అభ్యంతరంలేదు. కాని సెంట్రల్ లాండ్ మార్టుగేజ్ బ్యాంకులో యిష్టంలేని పెద్ద వాళ్లెవరో ఉండి ఉంటారు ఇదే నా మిత్రులకు కోపం రావచ్చు అనుకుంటాను. ఈ సెంట్రల్ లాండ్ మార్టుగేజ్ బ్యాంకును కాంగ్రెసు నాయకులు తీసుకొని వచ్చి పెట్టేశారు. వాళ్లలో వాళ్ళు తగవులాడుకుంటారు. మనము జోక్యం చేసుకోనక్కర్లేదు. దీనిని యెవరు పెట్టాలి. యెవరు పెట్టారు? పెట్టిన తర్వాత తగవు వాళ్ళను వేపుకుతింటూ ఉంటారు. చివరకు అది యేమవుతుందో తెలియదు. సెంట్రల్ లాండు మార్టుగేజ్ బ్యాంకును రద్దు చేయాలనేది చూచినట్లయితే ఆ లాండు మార్టుగేజ్ బ్యాంకు యొక్క పర్పస్ యేమిటి? లాండు మార్టుగేజ్ పర్పస్ తీసుకున్నట్లయితే లాండ్ డెవలప్‌మెంట్, మేజర్ యిరిగేషన్, తర్వాత వెల్స్ విషయంలో లేక యితర విషయాలలో డైరెక్టు సూపర్‌విజన్ లాండు డెవలప్‌మెంటుకు సంబంధించినటువంటి యితర వ్యవహారాలకు డబ్బు విషయంలో లాండ్ మార్టుగేజ్‌కి ప్రత్యేక పర్పస్ ఉన్నది. దీని లిక్విడైజ్ చేయడం మంచిది కాదు. ఎవరిని లిక్విడైట్ చేయడానికి? యింకొకరిని బలపంతపరచినట్లయితే డైరెక్టుగా లిక్విడైట్ చేయమనవచ్చు వారితో నా మిత్రుడు యుద్ధము చేయడం మంచిది కాని, మొదట ఒకరిని లిక్విడైట్ చేయడం తర్వాత యింకొకరిని బలపరచడం వాడిని లిక్విడైట్ చేయడం వాడిని, వీడిని కలిపి చివరకు లిక్విడైట్ చేయడం మంచిది కాదు. అమాయకంగా నా మిత్రుడు శ్రీరాములుగారు అందులో పడ్డాడు. యేమైనప్పటికి కూడా ఉద్దేశ్యం యేమిటో తెలియాలి. నాకు ప్రత్యేకంగా ఫలానా దానియందు లేనేలేదు. 12-20 p.m.

శ్రీ ఎ. శ్రీరాములు :— నేను తెలిసేపడ్డాను.

శ్రీ సి. వి. కె. రావు :— అయితే నేను మాట్లాడవలసినది యేమీలేదు. నా ప్రక్కన కూర్చున్న మనిషి మేధావి. నేను తెలిసే పడ్డాను నాయనా యింక ఆపివేయి అన్నాడు. అందుచేత నేను ఆపివేసినాను.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :— అధ్యక్షా, యీ అనధికార బిల్లును నేను బలపరుస్తూ యీ కోఆపరేటివ్ మువ్‌మెంట్‌లో అనేక విషయాలను, ప్రధానంగా జరుగుతున్నటువంటి అక్రమాలను గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలు, కోఆపరేటివ్ మార్టుగేజ్ బ్యాంక్స్, అపెక్స్ సొసైటీలు అనేక రకాలుగా ఉండి రైతాంగానికి అనేక రకాలుగా జరుగుతూ ఉన్న విషయం కూడా తెలుసు. ఒక వైపు యీ రైతాంగానికి పట్టాదారు

పాస్ బుక్ లేని కారణం చేతను అతను యెక్కడికి అప్పుకు వెళ్ళినా కాని చిక్కులు కొన్ని వస్తున్నాయి. మరి యిదే రైతు కోఆపరేటివ్ సొసైటీస్‌లో కొన్ని చోట్ల అప్పు తీసుకోవలసి వస్తోంది. లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంకులు కొంత మంది రైతులకు పని చేస్తున్నాయి. వీటి అన్నింటిని ఒక యూనిఫారమ్‌గా ఉండి యీ రైతు యెక్కడకు వెళ్ళినా కాని యే రూపములోనైనా షార్ట్ టరమ్ లోన్స్ గాని, మీడియమ్ టరమ్ లోన్స్ కాని రావడానికి కన్సాలిడేటెడ్‌గా ఒక బిల్లుగా ఉండి ఆ రైతాంగానికి అనుకూలంగా ఉంచేనే కాని యీ కోఆపరేటివ్ మువ్‌మెంటు యీ స్మాల్ ఫార్మర్స్‌కు కాని, మార్జినల్ ఫార్మర్స్‌కు కాని, మిగిలిన వాళ్ళకు కాని అందుబాటులో ఉండదు. ఈ కోఆపరేటివ్ సెక్టారులో యీ రోజున అగ్రికల్చర్ మార్కెటింగ్ సొసైటీలు, మార్కెటింగ్ యార్డ్ సొసైటీలు అని రెండు ఉన్నాయి. నాకు ముందుగా మన వెంకటరత్నంగారు మాట్లాడినారు. మా గుంటూరు జిల్లాలో అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ అనే దానికి తోట భగతుడుగారు మార్కెటింగ్ చైర్మన్‌గాను, మిగతావారు నామినేట్ చేయబడినటువంటి, యెన్నికలలో వచ్చినటువంటి వాళ్లు ఉన్నారు. విచిత్రం యేమిటంటే యీ కోఆపరేటివ్ సెక్టారులో జరిగేటటువంటి దానికి ప్రభుత్వం వైపు నుంచి తగిన చర్యలు తీసుకోకపోగా ఎవరయితే మొత్తం యీ కోఆపరేటివ్ సెక్టార్‌లో కరప్టడ్ పీపుల్ ఉన్నారో, యెవరయితే డబ్బులు తినడానికి తయారుగా ఉన్నారో అటువంటి వాళ్ళను యిండైరెక్టుగా బలపరచే ఉద్దేశ్యం ఉంది అనడంలో సందేహం లేనేలేదు. నరసరావుపేట అగ్రికల్చరల్ మార్కెటింగ్ కమిటీ విషయం తీసుకున్నట్లయితే దానికి తోటభరతుడు, అని ఒకాయన ఆ కమిటీకి ప్రెసిడెంటుగా ఉన్నాడు. ప్రభుత్వమే ఆయన మీద 1970–73 ఫసలీలు తాలూకు 1860 రూ. లు 60 పైసలు ఆయన గ్రామ మునసబుగా ఉంటూ డబ్బు అపహరించాడని ఆర్. డి. ఓ. కలెక్టరు ఛార్జి చేసినారు. ఒక వైపున ఆయన గ్రామ మునసబుగా ఉంటూ ఆ డబ్బును తిని, అపహరించినాడని, ఛార్జెస్ ఉన్నప్పటికీ వాటి మీద చర్య తీసుకోకుండా ఆయనే అగ్రికల్చరల్ మార్కెటింగ్ కమిటీకి చైర్మన్‌గా ఉండడానికి ప్రభుత్వం పర్మిషన్ యివ్వడంలో ఉద్దేశ్యం యేమిటి? దీనిని నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను. ఒకవైపు ఆయన మీద ఛార్జెస్, మిసప్రాప్రియేషన్‌కు సంబంధించిన కేసులు పెండింగులో ఉండగా, యివి కాకుండా ఆయన సైక్లోన్ ఫండ్స్ వస్తే ఆ డబ్బులు బినామీ పేర తిన్నాడని విచారణ జరుగుతోంది. ఇవి కాకుండా ఆయన, ఆయన భార్య, కొడుకులు, మేనత్తలు, మేనత్త కొడుకులు పేర తన పలుకుబడిని ఉపయోగించి వేల బస్తాలు సిమ్మెంటు కోటా తహశిల్దార్‌తో వేయించుకుంటూ ఉంటే దాని మీద యాక్షన్ తీసుకోని పరిస్థితి ఉంది. ఇవన్నీ ఉంటూ కూడా ఆయనకు స్పెషల్‌గా యీ గవర్నమెంటు పర్మిషన్ యిచ్చి పర్మనెంటు మునసబుగా ఉన్నటువంటి ఆయనను అగ్రికల్చరల్ మార్కెటింగు కమిటీకి చైర్మన్‌గా వేసినారా? ఇదేమిటని అడుగుతున్నాను. ఒకవైపు గవర్నమెంటుఉద్యోగిగా పర్మనెంటు గ్రామమునసబుగా ఉండి వేలకొలది రూపాయిలు మిసప్రాప్రియేషన్ అవుతూ, దొంగ కోటాలు బ్లాక్ మార్కెటులో అమ్ముకొని, అవన్నీ విచారణలో ఉంటే అటువంటి వారిని

మరల నరసరావుపేట, వినుకొండ, పల్నాడు 3 తాలూకాలకు చెందిన అగ్రికల్చరల్ మార్కెటింగ్ కమిటీకి ఛైర్మన్‌గా గవర్నమెంట్ స్పెషల్ పర్మిషన్ యిచ్చి వేయడం జరిగింది. దీనిని మొట్టమొదట రెవెన్యూ డిపార్టుమెంటువారు వ్యతిరేకించారు. ఆయన మీద కరప్షన్ ఛార్జెస్ ఉన్నాయని వ్యతిరేకించినా కాని క్రిందనుంచి పేపర్స్ తీసుకువచ్చి ఆయన విలేజ్ మునసబుగా ఉన్నప్పటికి కూడా ఆయన అగ్రికల్చరల్ మార్కెటింగ్ కమిటీకి ఛైర్మన్‌గా ఉండడములో అడ్డం యేమీ ఉండదని, ప్రభుత్వ కార్యకలాపాలకు అడ్డం ఉండగని చెబుతూ పైనుంచి ఆయనను మార్కెటింగు కమిటీకి ఛైర్మన్‌గా వేశారు. ఆయన 1947 లో ఉన్న ఆస్థి లెక్క చూస్తే, 1 యకరం, 45 సెంట్లు పొలం ఉంది. ఈవేళ వచ్చేటప్పటికి లక్షల రూపాయలు ఆయన యీ అగ్రికల్చర్ మార్కెటింగు కమిటీకి ఛైర్మన్‌గా ఉండగా ఒక్కొక్క సూపర్‌వైజర్ రిక్రూట్‌మెంట్‌కి రూ. 10,000 లు చొప్పున. యు.డి.సి రిక్రూట్‌మెంట్‌కు రూ. 10,000లు, ఎల్.డి.సి రిక్రూట్‌మెంట్‌కు రూ. 5,000 లు, మేస్త్రీ రిక్రూట్‌మెంట్‌కు రూ. 3000 లు ప్యూన్ రిక్రూట్‌మెంట్‌కు రూ. 2000 ల చొప్పున తిన్నాడు. 5 లక్షల రూపాయలు, 50 సంవత్సరాల వరకు అగ్రికల్చర్ మార్కెటింగు కమిటీకి క్రొత్తగా రిక్రూట్ చేయడానికి సరిపోయేటంత స్టాఫ్‌ను పెంచి, ఆ స్టాఫ్ రిక్రూట్‌మెంట్ ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజి నుంచి తీసుకోకుండా హరిజన్స్‌కు గిరిజన్స్‌కు యివ్వవలసిన పర్సంటేజి యివ్వకుండా తన యిష్టంవచ్చినట్లు అప్పాయింట్‌మెంట్ చేసిన స్థితి ఉంది. ఆయన మీద విచారణకు వచ్చింది. డి.ఆర్.ఓ. గారు విచారణ పెట్టిన సందర్భంలో సాంబశివరావు, వంగినేని సుబ్బారావు, అద్దంకి రామసింగు యిటువంటి వారందరూ యీ కరప్షన్స్ అన్నింటిమీద స్టేట్‌మెంట్ యిచ్చినారు. ఈ రోజున ఆయన ప్రభుత్వంపై తన పలుకుబడిని ఉపయోగించి ఆ రిపోర్ట్‌ను కూడ యింతవరకు దీనిమీద యేమీ చేయలేదు. అయినప్పటికి కూడా అక్కడ డి.ఆర్.ఓ గారు యింకా అది విచారణకు రాలేదని, కలక్టరు నుంచి కూడా పంపబడలేదని అట్లా పంపబడకుండా పైనుంచి వత్తిడులు వస్తున్నాయని ఋజువు అవుతున్నటువంటి విషయం. ఇన్ని జరిగినప్పటికి 1971 లో ఉన్నటువంటి పనిష్‌మెంటు రోల్‌కు మొన్న 6 నెలలు సస్పెండు చేసినారట. ఈ 6 నెలలు సస్పెండు చేసి ఆర్డర్స్ వచ్చేప్పటికి మరల యిక్కడ రెవిన్యూ డిపార్టుమెంటుకు, రెవిన్యూ బోర్డు రెవిన్యూ సెక్రటేరియట్ లెవెల్‌కు వచ్చి సస్పెన్షన్‌కు స్టే ఆర్డర్ తీసుకొని వెళ్ళి యీ వేళ ఆయన అగ్రికల్చర్ మార్కెటింగు కమిటీకి ఛైర్మన్‌గా, పర్మనెంటు గ్రామ మునసబుగా రెండూ పని చేస్తున్నట్లు తెలుస్తోంది. దానికి ఋజువు చేయడానికి అనేక కరపత్రాలు కూడా ఉన్నాయి. దీనిని ఋజువు చేయడానికి ప్రజలు కూడా సంసిద్ధంగా ఉన్నారు. అందుచేత దీనిమీద ప్రభుత్వంతో ఎ.సి.బి. ఎంక్వయిరీ వేసి త్వరగా పూర్తి చేయాలి. ఈయన అగ్రికల్చర్ మార్కెటింగు కమిటీకి ఛైర్మన్‌గా లేక పర్మనెంటు మునసబుగా ఉంటూ అపహరించిన ధనానికి ఎ.సి.బి. ఎంక్వయిరీ వేయడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందా? లేకపోతే యింకా దోచుకోనేవానికి, యీ

అగ్రికల్చరల్ మార్కెటింగు కమిటీ నామినేషన్లు యిచ్చినటువంటి మనుషులు పేర్లతో చేయడానికి వీలున్నట్లు కనపడుతోంది. అందువల్ల దానిమీద ఎ.సి.బి. ఎంక్వయిరీ చేయాలి. ఈ మార్కెటింగు కమిటీ విషయంలో యీ సస్పెన్షన్ చేసిన స్టే ఉత్తర్వులను రద్దుచేసి వెంటనే సస్పెండు చేయాలని, ఎ.సి.బి. ఎంక్వయిరీ వేయాలని, యీ కోఆపరేటివ్ మువ్‌మెంట్‌లో జరుగుతున్నటువంటి అక్రమాలను ఏ రకంగా అయినా ప్రభుత్వం ముందుకు వచ్చినప్పుడే యీ కోఆపరేటివ్ ముందుకు పోతుంది కాబట్టి దీనిమీద ఎ.సి.బి. ఎంక్వయిరీ చేస్తారని మంత్రిగారు హామీ యివ్వాలని కోరుతున్నాను.

12-30 p.m.

శ్రీ వంకా సత్యనారాయణ :— అధ్యక్షా, కోఆపరేటివ్ మినిస్టరుగారి తరఫున ఆర్. అండ్ బి మినిస్టరుగారు రిప్లయి చెపుతున్నారు. మొన్న అమెండ్‌మెంట్ మూవ్ చేసి పాస్ చేసినప్పుడు కూడ వారే శెలవిచ్చారు. కొన్ని విషయాలు మొన్న మేము రెయిజ్ చేసిన పాయింట్స్‌కు ఆన్సర్‌తో రిప్లయి యిస్తే బాగా ఉంటుంది. ఈ బిల్లును ఎందుచేతనో మా సోదర సభ్యులొకరు అయన వ్యతిరేకంగా మాట్లాడినట్లుగా మాకు అర్థం అయింది. అపోజిషన్‌లో ఉన్న అడ్వకేట్‌గారు యిది సెంట్రలైజేషన్ అన్నారు. వాస్తవంగా దీని ఉద్దేశ్యం డిసెంట్రలైజేషన్. మధ్య దళారీయి బైలుదేరి స్టేట్ బ్యాంక్ దగ్గర నుంచి సెంట్రల్ బ్యాంక్ దగ్గర నుంచి 2, 2½ పర్సెంట్‌కు వడ్డీకి తీసుకొని లోకల్ సొసైటీస్‌కు అదనంగా వడ్డీకి యిస్తున్నారు లోకల్ సొసైటీస్ యింకా 2 పర్సెంట్స్ వేసి అప్పుతీసుకొన్న వాడిమీద నాలుగు పర్సెంట్ రుద్దుతున్నారు. అదనంగా వేసే ఈ భారాన్ని తగ్గించడం అనేది దీని యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఆ ప్రిన్సిపుల్‌ను వారు ఆలోచిస్తే ఈ బిల్లును వారు బలపరుస్తారని నేను అనుకుంటున్నాను. వడ్డీ రేటు పెరిగిపోకుండా ఉండడం ఒకటి. రెండవది, సెంట్రల్ బ్యాంక్స్‌కు వీటికి మధ్యస్థంగా ఉంటున్నవి తగ్గించడం ఒకటి. త్రి టయర్ సిస్టమ్. దీనిని టు టయర్ సిస్టమ్ చేయాలని బిల్లు యొక్క ఉద్దేశ్యం. సెకండ్ టయర్‌లో కూర్చుని లోకల్ సొసైటీస్‌ను కరప్ట్ చేస్తూ ఉండే వారిని సేవ్ చేస్తున్నారు వారు బాగానే లోన్స్ పుచ్చుకోడానికి యిస్తున్నారు. కరప్షన్ డెవలప్‌మెంట్ కోసం త్రి టయర్ సిస్టమ్ ఉపయోగపడుతోంది కరప్షన్ యిరాడికేట్ చేయాలంటే త్రిటయర్ సిస్టమ్ తగ్గించాలి అని అనేక సందర్భాలలో అనేక కమిటీస్ రికమెండ్ చేశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు మనకు యిచ్చే అప్పు ఆలస్యం కాకుండా రైతులకు వ్యవసాయ తరుణంలో అందాలంటే డూప్లికేషన్ ఆఫ్ వర్క్ లేకుండా ఉండాలంటే, యింటర్‌మీడియేటరి సిస్టమ్ తీసివేయాలి. దీనివల్ల లోకల్ బ్రాంచెస్ ఎక్కువ ఉంటాయి. మనం యిచ్చే డబ్బు క్రిందికి పోతుంది. ఆ ప్రిన్సిపల్ దృష్ట్యా దీనిని వ్యతిరేకించే అవకాశం లేదు. సి.వి.కె. రావుగారు లోతుగా ఆలోచనచేయకుండా చెప్పాలని చెప్పేశారు. సర్వీసెస్. వెస్ట్ గోదావరి సెంట్రల్ బ్యాంకు సెక్రటరి పే 2,500 రూపాయలు అన్నారు. ఎంత యిస్తే అంత అయిపోతుంది ప్రభుత్వం గుర్తించుకోవడం లేదు. రాజమండ్రి బ్యాంకు, ఎందుకోసం, రాష్ట్రప్రభుత్వం వారు 1000, 2000, 3,000 3,500

రూపాయలు ఏతా చేస్తున్నారు. ఇంటి అద్దె, కారు అలవెన్స్ కాకుండా ? ఎక్కడిది ఈ డబ్బు ? మామూలు రైతుల దగ్గర వడ్డీలరూపంగా లాగుకొన్నదే. అన్ని సెంట్రల్ బ్యాంకుల్లోను ఈక్వాలిటి లేదు. ఒక్కొక్క చోట ఒక్కొక్క రకంగా యున్నది. I do not know whether our Registrar is allowing such disparities. సర్వీసెస్ అన్నీ రెగ్యులరైజ్ చేసి, అండర్ వన్ కమాండ్ చేయడం కోసం, రైతులకు అప్పులు యిచ్చి తద్వారా వచ్చే లాభాలను వ్యక్తులు తీసివేయకుండా, లంచగొండితనం పెరగకుండా ఉండడానికి ఎఫెక్టివ్ చెక్ కు పర్సన్స్ యిన్ చార్జ్ వేశారు అనుకోండి. ఈ యాక్టు అమెండ్ చేసి మార్పు తీసుకువచ్చారు. ఎవరు పడితే వారు మెంబర్ గా చేరవచ్చునని ఆర్డినెన్స్ తీసుకువచ్చారు. ఆ ఆర్డినెన్స్ అమలు జరగాలంటే యిప్పుడు ఎలక్షన్స్ పెడితే పాతకాపులు వచ్చి కూర్చుంటారు కనుక జరపలేదు. షెడ్యూల్డ్ కాస్ట్ రిజర్వేషన్స్ బాక్ వర్డు క్లాస్ రిజర్వేషన్స్ యిచ్చాము. ప్రోగ్రెసివ్ స్టెప్. ఇది ఎఫెక్టివ్ లోకి రావాలంటే ఎలక్షన్స్ వాయిదా వేయవలసి వచ్చినది. ఆ మేరకు న్యాయమే. కాని ఎలక్షన్సు కండక్టు చేయాలి. లేకపోతే ఆ మేరకు కొంతమంది వ్యక్తులతో నింపుతున్నారు. సెంట్రల్ ఎపెక్స్ బ్యాంక్స్ 7, 8 వేశారు. స్టేట్ ఎపెక్స్ బ్యాంక్స్ వాళ్ళు ఎందుకు వేయలేదు ? ఈ మధ్యన ఒక ఆయన, ఆయన జీతం గురించి ఆయనే తీర్మానం చేసుకొన్నారు అలాగే అడ్వాన్సులు కావాలని ఆయనే తీర్మానం చేసుకొని రు. 25 వేలు తీసుకొన్నారు. గతంలో నవాబులులాగా వీరు ఎపెక్స్ బ్యాంక్స్ లో కూర్చుని టి.ఎ లు వగైరా తీసుకొని చేస్తున్నారు. దీనిమీద చెక్ చేయడం కోసం ఛీఫ్ మినిష్టర్ గారు చెప్పారు. వారు పోయి వీరు వచ్చారు. వీరు హైదరాబాద్ నవాబుల తాతల లాగా ప్రవర్తిస్తున్నారు. రిక్రూట్ మెంట్ పాలసి చేంజ్ చేశారు. లేబర్ మినిష్టరుగారు ప్రాసిక్యూట్ చేస్తామని నోటీసు యిచ్చారు. ఈ మధ్య ఉద్యోగులను రూల్స్ ప్రకారం చేసుకోలేదు. ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజేస్ నుంచి రాలేదు. నవాబుల తాతల రాజ్యంగా తీసుకువచ్చారు. రిప్రజంటేటివ్స్ను వేయలేదు. పీపుల్స్ రిప్రజంటేటివ్స్ను వేయవచ్చు. తినకుండా ఉన్న వారిని వేయవచ్చు. సంవత్సరం సంవత్సరం వార్షికోత్సవాలు లక్షల రూపాయలు ఖర్చు పెట్టి చేస్తున్నారు. ఎమర్జెన్సీలో ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టకూడదు అన్నారు. ఇది కోఆపరేషన్ లో వర్తించదా? ఇవన్నీ చెక్ చేయడం కోసం మైండ్ అప్లయి చేయవలసి యున్నది. మెజారిటి యున్నది కాబట్టి త్రోసివేయవచ్చు. రిజర్వ్ బ్యాంకు వారు యిచ్చే డబ్బు రైతులకు గాని, లాండ్ మార్టు గేజ్ బ్యాంక్ కు గాని డైరక్ట్ గా అందాలంటే ఇంటర్ మీడియేటరీస్ పోవాలి. అదపోతే లంచగొండితనం పోతుంది. ఈ ప్రభుత్వం వారు ఆమోదిస్తే చాల బాగా ఉంటుంది. మీ ముందు పెట్టిన చార్జెస్ మేము ఋజువు చేస్తాము. రిజిస్ట్రారుగారిని అడగకుండా మూడు వేల రూపాయలు జీతాలు తీసుకోవడం ఈసంగతి తేలుతుంది. కాబట్టి మంత్రిగారు సరైన సమాధానం చెప్పాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. వెంకట్రావు:—అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ కృష్ణగారు ప్రవేశపెట్టిన బిల్లులో వారు చెప్పిన ఉద్దేశాలు మంచివే అనవచ్చు. కోఆపరేటివ్ సిస్టమ్‌లో రెండు డిస్టింక్ట్ యిన్‌స్టిట్యూషన్స్ ఉన్నాయి. ఈ రెండు కూడ డిస్టింక్ట్ డ్యూటీస్ పర్‌ఫారమ్ చేస్తున్నాయి. లాండ్ డెవలప్‌మెంట్ ఎపెక్స్ బ్యాంక్ టు టయర్ యున్నది. సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ 3 టయర్ సిస్టమ్ యున్నది. డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ బ్యాంక్, ప్రైమరి లెవెల్ కోఆపరేటివ్ బ్యాంక్ టు టయర్ సిస్టిమ్ యున్నది, ప్రైమరి లెవెల్‌లో వెయ్ బిల్స్ లేవు. వెయ్ బిల్లు ఉండి ఎఫెక్టివ్‌గా లాంగ్‌టరమ్, షార్ట్ టరమ్, మీడియం టరమ్ అన్ని ఒకే యిన్‌స్టిట్యూషన్ ద్వారా ఉంటే బాగా ఉంటుంది అని చెప్పారు. దీనిలో కొన్ని యిబ్బందులు ఉన్నాయి. కోఆపరేటివ్ సంస్థలు సరిగా పని చేయడం లేదు. మిస్‌ఎప్రొప్రియేషన్స్ ఉన్నాయి అన్నారు. అప్పు క్రింద యిచ్చిన డబ్బు చూసుకొన్నప్పుడు చాలా తక్కువ. ఈ మద్య కొన్ని సవరించడం జరిగింది. ఎఫెక్టివ్‌గా ఉండడం కోసం అందరికి మెంబర్‌షిప్‌కు అవకాశం ఉండాలి, యూనివర్శల్ మెంబర్ షిప్ ఉండాలని, మేనేజ్‌మెంట్‌లో వీకర్ సెక్షన్స్‌కు 50 పర్సంట్ చేర్చుకోవాలని బ్రాడ్‌బేస్డ్‌గా చేయడం జరిగింది. గవర్నమెంట్ వెస్టెడ్ యింటరెస్ట్‌తో వారిని నామినేట్ చేయడం కోసం చూస్తున్నారన్నారు. ఇంతకుముందు ఎలక్షన్ పెట్టి ఉంటే కొంతమంది చేతులలో కోఆపరేటివ్ సంస్థలు ఉన్నాయని చెప్పడం జరిగింది. అట్లా గాకుండా వీకర్ సెక్షన్స్‌కు 50 పర్సంట్ మెంబర్‌షిప్ యిచ్చి ఎఫెక్టివ్‌గా చేయడం కోసం ప్రయత్నం జరుగుతున్నది. ఇటువంటప్పుడు పెద్దలు వెంకటరత్నంగారు ఈ విధంగా చిత్రించడం న్యాయమైన విషయం కాదు. ఎమెర్జెన్సి దృష్టిలో పెట్టుకొని ఎన్నికలు పెట్టక
12-40 p. m. పోవడం జరిగింది కాని అంతకంటె వేరే అభిప్రాయం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. నాగిరెడ్డి:—ఒక్కరితోనే పర్సన్ ఇన్ చార్జి అని ఎందుకు వేయాలి? ఒక కమిటిని వేయవచ్చునుకదా.

శ్రీ సిహెచ్. వెంకట్రావు:—సభ వారి ముందున్న బిల్లు గురించి చెప్పాలంటే రిజర్వు బ్యాంకు వారు హై పవర్ కమిటిని వేసారు. ఆర్.కె. హజారియా రిజర్వ్ బ్యాంకుకు చెందిన వారు, అధ్యక్షులుగా కమిటిని వేసారు: అందులో మన అగ్రికల్చర్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం గారు కూడా సభ్యులు. ఆ సంఘం వారు అన్నిరాష్ట్రాలు తిరిగి లాంగ్ టరం, మీడియం టరం. షార్ట్ టరం ఋణాలను ఒకే ఏజెన్సీ ద్వారా ఇవ్వవచ్చునా లేదా అనేది, అందులో ఉన్న సాధక బాధకాలను, స్టాఫింగ్ పాటరన్ పరిశీలిస్తున్నారు. వారు మన రాష్ట్రం కూడా 11 వ తారీఖున రానున్నారు. వారు వచ్చి మన ప్రభుత్వ అభిప్రాయాలను సహకారరంగంలోని పెద్దల అభిప్రాయాలను తీసుకుని ఫైనల్‌గా తమ రికమెండేషన్స్ చేస్తారు. ఈ విషయం అంతా రిజర్వ్ బాంకు పరిశీలనలో ఉంది కనుక ఈ బిల్లును ఈ సమయంలో తీసుకురావసిన అవసరం లేదని సవినయంగా మనవిచేస్తూ ఇక్కడ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలను తప్పనిసరిగా ఆ కమిటీ వారి ముందు పెట్టి చర్చించడ

జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలో కొన్ని సూచనలు చేసారు. క్రెడిట్ రిక్వైర్మెంట్సు కావాలి అన్నా, అశించినంతగా చేయలేకపోయినా రిజర్వు బ్యాంకు రిస్ట్రిక్షన్స్ ఉన్నాయి కనుక సాధ్యమైనంతవరకు ఎక్కువ మందికి ఋణం ఇవ్వడానికి ఈ సంస్థలు పనిచేస్తున్నాయి. ఎల్ ఎమ్ బి లు కలెక్షన్స్ చాలా ఎఫెక్టివ్‌గా చేస్తున్నాయి. సెంట్రల్ బ్యాంకులకు సంబంధించి కొంత వయబిలిటీ లేకపోవడంవల్ల ఇబ్బందులు ఉన్నాయి. ఇటీవల సవరణలు చేసినప్పుడు ఎమాల్గమేషన్స్ విషయం కూడా ఆలోచించడం జరిగింది. సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలు కమిటీ వారి ముందుంచి నిర్ణయాలు తీసుకోడం జరుగుతుంది కనుక ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని శ్రీకృష్ణగారిని కోరుతున్నాను. కొన్ని అరోపణలు కూడా వచ్చాయి. వాటిని ప్రభుత్వానికి తెలియచేస్తే తప్పనసరిగా చర్య తీసుకుంటారు. సహకార సంస్థలు బాగా ఎఫెక్టివ్‌గా పని చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం. చిన్న రైతులకు పరపతి అందించాలనేది మా ధ్యేయం. ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని శ్రీ కృష్ణ గారిని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :— అధ్యక్షా, మంత్రిగారు తమ అభిప్రాయం చెప్పారు అనుకోండి. ఈ బిల్లును చదవకుండా విషయం తెలియకుండా మెంటల్ ఇంబాలెన్స్ చూపిన వారికి నేను ఏమీ సమాధానం చెప్పకుండా త్రోసివేస్తున్నాను. కాపిటలిజం సోషలిజం మధ్యన ఏదో సృష్టించడం అంటూ ఏవో భయాలు వెలిబుచ్చిన వారికి నేను ఒకటే చెబుతున్నాను. వారికి ఏ భయం అక్కరలేదు. ఇందులో సోషలిజం అనేది ఏదీ లేదు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని ప్రస్తుతం ఉన్న పరిధిలో మెరుగుపరచడానికి మాత్రమే ఇది ఉద్దేశించబడింది. కాపిటలిజం-సోషలిజం మధ్య మరొక క్రొత్త సిస్టం ఏదీ లేదు. ఉందని అనుకున్నా అది సర్వైవ్ కాలేదు. ఇంతవరకు లేదు. ఇకముందు వస్తుందని నేను అనుకోడం లేదు. స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్జెక్టివ్స్ అండ్ రీజన్స్‌లో స్పష్టంగా చెప్పడం జరిగింది. నేను ఇందులో చెప్పిన దానికంటే బెటర్ ఆల్టర్నేటివ్ ఏదైనా ఉంటే అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నాను. లాంగ్ టరం, మీడియం టరం, షార్ట్ టరం అప్పులు ఇచ్చే సంస్థల డూప్లికేషన్ తగ్గించాలనేది ఒక ఉద్దేశం. ఒక వ్యవసాయదారుడు అప్పు తీసుకోవాలంటే వీటికి సంబంధించి రకరకాల ఫార్మాలిటీలున్నాయి. అవన్నీ అతని చేతికి సొమ్ము అందేటప్పటికి ఛార్జిలు పెరిగి కాస్ట్ ఆఫ్ క్రెడిట్ బాగా పెరుగుతోంది. దీనికి మరొక ఆల్టర్నేటివ్ ఉంటే చెప్పండి. రెండవ ఉద్దేశం ఏమిటంటే బెనిఫిషియరీకి క్రెడిట్ ఛీప్‌గా అందించడం. రిజర్వు బ్యాంకునుంచి బైలుదేరి వ్యవసాయదారునికి రుణం చేరేసరికి ఈ మధ్యలో ఎన్నో దొంతరలు ఉండడంవల్ల వడ్డీపేరుతో వారినుంచి డబ్బు గుంజడం జరుగుతోంది. రిజర్వు బాంకు చిన్నరైతులకు బలహీన వర్గాలకు ఇవ్వదలచుకున్న ప్రయోజనం వారికి చేరకుండా మధ్య ఉన్న దొంతరలలో టాప్ హెవీ ఎడ్మినిస్ట్రేషనులో పోతున్నది. ఒకే ఎపెక్స్ బాంకునుంచి రుణాలు ఇవ్వడం తప్ప మరొక మార్గం లేదు. మూడవ ఉద్దేశం ఏమిటంటే తేలికగా రికవర్ చేయడం అనేది. ఈ దొంతర్లలో ఎవరికి వారే వసూలు చేసుకునే పద్ధతి కంటె దీనిని సెంట్రలైజ్ చేసి రికవరీ సరైన పద్ధతిలో చేయడానికి వీలుగా ఉంటుంది.

కోఆపరేటివ్ చట్టంలో కొన్ని సవరణలు జరిగాయి. ఇందుకు కావలసిన మిగిలిన సవరణలు చేయవచ్చును. ఇంతకంటె ఉద్దేశం లేదు. రిజర్వుబాంకు కమిటీ గురించి మంత్రిగారు చెప్పారు. ఇక్కడ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలు ఆ కమిటీకి చెప్పి వారి రిపోర్టు వచ్చిన తరువాత అందుకు అనుగుణంగా బిల్లు తీసుకువస్తామని మంత్రిగారు హామీ ఇస్తే ఈ బిల్లును ఉపసంహరించుకుంటాను.

శ్రీ సిహెచ్. వెంకట్రావు :—భారతదేశం మొత్తంమీద పరిశీలన చేయడానికి కమిటీ వేసారని వారు పరిశీలన చేస్తున్నారని చెప్పాను. సాధ్యమైనంతవరకు తక్కువ వడ్డీకి ఇవ్వాలని త్వరగా రుణాలు మంజూరు కావాలన్నదే ప్రభుత్వం ఉద్దేశం. ఎఫెక్టివ్ ఫంక్షనింగు విషయంలో కమిటీ నిర్ణయాలు వచ్చిన తరువాత ఫైనల్‌గా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. సభ్యుల అభిప్రాయాలను కమిటీ ముందు పెడతాం. ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని శ్రీ కృష్ణ గారిని కోరుతున్నాను.

Sri V. Srikrishna :— I withdraw my Bill on the assurance given by the Hon'ble Minister.

Mr. Dy. Speaker :— The question is :

"That Leave be granted to withdraw the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1976".

The motion was adopted and the Bill was withdrawn.

## NON OFFICIAL RESOLUTIONS.

### Abolition of the Private Ownership of the means of production.— (Contd.)

శ్రీ కె. రామనాథం :—అధ్యక్షా, రావుగారు ప్రవేశపెట్టిన తీర్మానంపై గత వారం మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పాను. అందులో రావుగారు ఉత్పత్తి విధనాలన్నింటిపైన ప్రవేటు యాజమాన్యం రద్దు చేయాలని కోరారు. ఉత్పత్తి సాధనాలన్నింటిని ప్రవేటు యాజమాన్యం నుంచి రద్దుచేసి జాతీయం చేయడం అనేది ఎంతవరకు ఇప్పుడు సాధ్యం అనేది ఆలోచించవలసి ఉంటుంది.

శ్రీ సి వి.కె. రావు :—మొన్నటి రోజున రామనాథంగారు మాట్లాడుతూ అంతా మేమే చేస్తున్నాం అన్నారు. ఇప్పుడు ఎంతవరకు సాధ్యం అంటున్నారేమిటి ?

శ్రీ కె. రామనాథం :— మరోకసారి చెబుతున్నాను. ఈ విధంగా కావలసిన సంస్కరణలు తీసుకురావడానికి కాంగ్రెసు ప్రభుత్వం. కాంగ్రెసు పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉన్నాయి. ఏ విధంగా తీసుకురావాలవేది మనం ఆలోచించవలసి ఉంటుంది.

శ్రీ సి.వి.కె. రావు :—బహుశ ఒక యుగం పట్టవచ్చు ఆలోచించడానికి.

శ్రీ కె. రామనాథం :—కాంగ్రెసు పార్టీయే చేస్తున్నది అనుకున్నప్పుడు ఈ తీర్మానమే అవసరం లేదు. ప్రవేటు యాజమాన్యం రద్దు చేయడం అనేది ఆలోచించినప్పుడు ఇండస్ట్రియల్ పాలసి రెజల్యూషన్‌ను దృష్టిలో పెట్టుకోవలసి ఉంది. అందులో ఒక నిర్ణయం ప్రభుత్వం చేయడం జరిగింది. మన దేశంలో ఉన్న పరిశ్రమలన్నీ లెక్క పెట్టుకన్నా ఉత్పత్తి సాధనాలన్నీ ఏర్పాటు చేసుకునే అవకాశం లేదు.

(Sri N. Venkata Ratnam in the Chair)

ఉన్నటువంటి వాటిని ప్రయివేటు రంగంలో ఉంచినప్పటికి కూడా మనం పబ్లిక్ రంగంలో తీసుక రావలసిన పరిశ్రమలు చాలా ఎక్కువగా ఉన్నవి. ఇండస్ట్రియల్ పోలసీని దృష్టిలో పెట్టుకొని చూసినప్పుడు ఈ దేశంలో మనం జాతీయం చేసినటువంటి పరిశ్రమలను వారు దృష్టిలో పెట్టుకొని చూసినప్పుడు ఉన్నటువంటి యజమాన్యాన్ని రద్దు చేసి మొత్తంగా దీనిని పబ్లిక్ రంగంలోనికి తీసుకు రావాలనే దృష్టితో కాకుండా మనకి ప్రయివేటు యాజమాన్యానికి పబ్లిక్ రంగంలో ఉండవలసిన ఉత్పత్తి సాధనాలకు చోటు ఉండేటటువంటి ఒక మిక్సెడ్ ఎకానమీని మనం నిర్ణయం చేసుకోవడం జరిగింది. మనం సోషలిజం వైపుకు పయనిస్తున్నామనే దానికి ఎవరికీ అనుమానం లేదు. డెమోక్రటిక్ సోషలిజాన్ని మనం ధ్యేయంగా నిర్ణయం చేసుకున్నాం. ఆ ధ్యేయం వైపు ప్రభుత్వం పయనిస్తోంది. అయినప్పటికి ఒక్క రోజున మనం అన్నిటిని జాతీయం చేశామనో ఇక్కడ ఎవరికి ఇంకొక యాజమాన్యానికి అవకాశం లేకుండా చేశామనో చెప్పడం తేలికేగాని అది ఎంతవరకు ఆచరణయోగ్యము అనేది కూడా చూడవలసిన అవసరం ఉంది. రావుగారు ఏ విషయం వచ్చినప్పటికీ పదే పదే ఇదిగో పన్నులు వేస్తున్నారు ఈ విధంగా బాధిస్తున్నారు. ఆ విధంగా బాధిస్తున్నారు అని చెబుతూ ఉంటారే గాని అటు పన్నులు లేకుండా ఇటు పనులు కావాలంటే ఏ ప్రభుత్వం మాత్రం ఎట్లా చేస్తుంది. ప్రయివేటు యాజమాన్యం ముందుకు రాలేని అనేక పరిశ్రమలని మనం పబ్లిక్ రంగంలో నెలకొల్పడానికి ఇండస్ట్రియల్ పోలసీలో నిర్ణయం చేసుకున్నాము. పబ్లిక్ రంగంలో చూసినట్లయితే ఈ రోజున మనకు పారిశ్రామిక వేత్తలు ఎవరూ కూడా పెట్టుబడి పెట్టలేనటువంటి పెద్ద ఇండస్ట్రీస్ చాలా ఎక్కువగా ఉన్నాయి. వాటిని ప్రభుత్వ యజమాన్యాలలోకి తీసుకునే ప్రయత్నం కూడా జరుగుతూ ఉన్నది. బొకారో స్టీలు ప్లాంటు విషయం వచ్చినపుడు బిర్లాగారు అమెరికాలో చెప్పినది ఏమిటంటే వెస్ట్రెస్ కంట్రీస్‌లో ఉన్న కేపిటలిస్టు సిస్టమ్ మన దేశంలో లేదని అంత కేపిటల్ మనదేశంలో లేదని చెప్పారు. ఆ విధంగా మనం పెద్ద పెద్ద పరిశ్రమలను ప్రయివేటు రంగంలో నెల కొల్పలేమని వారు చెబుతున్నారు. ఇంకా అనేక రకముల్తైన పరిశ్రమలు మనం జాతీయస్థాయిలో ఏర్పరచుకొనవలసినవి ఉన్నాయి. వాటికి వేలాది రూపాయలు కేపిటల్‌గా పెట్టవలసిన అవసరం కూడా మనకు ఉంది. వాటన్నిటిని మనం స్థాపించుకొన్న రోజున మనం చాలా ఎక్కువ మందికి ఎంప్లాయిమెంటు ఏర్పరచ గలిగిన వాళ్ళము అవుతాము. ఉత్పత్తి సాధనాలు బేసిక్ ఇండస్ట్రీస్ మన చేతుల్లో ఉంచుకొన్నప్పుడు ఇతర విధంగా కన్స్యూమర్ ప్రొడక్ట్సుకి ధర పెరగకుండా ఉండే దానికి కూడా మనం ఏర్పాటు చేసుకునేదానికి అవకాశం 12-50 p.m.

వస్తుంది. కనుక ముందు మనం ఏయే పరిశ్రమలను జాతీయం చేయాలి అని ఆలోచించినప్పుడు ప్రయివేటు వ్యాపారస్థులు ఎవరూ పెట్టలేని రంగాలు అనేకం ఉన్నాయి. దేశానికి కావలసిన అవసరమైన రంగాలు కొన్ని కొన్ని ప్రయివేటు రంగం వాళ్లు పెడతామని వచ్చినప్పటికి కూడా మనం ఇవ్వకుండా ప్రభుత్వ రంగంలోనే పెట్టవలసినవి కూడా ఉన్నాయి. వాటిని అన్నిటిని కూడా మనం జాతీయం చేస్తున్నప్పుడు మనం ఇప్పుడు ఉన్నటువంటి పరిశ్రమలను అన్నిటినీ తీసుకుని జాతీయం చేసే ధ్యేయం మనది కాదు. ఏదో ఉన్నటువంటి వాటిని మాత్రం తీసుకొని వాటిని నడపడంతోనే సంతృప్తి పడడం కాకుండా ప్రభుత్వ రంగంలోనే కావల్సినటువంటి ఎంటర్‌ప్రనార్‌షిప్ అంతా రాబట్టే విధంగా వారు కేపిటల్ పెట్టి కావలసినటువంటి ప్రాజెక్టు రిపోర్టు తయారుచేసే వాటిలో ఉన్నటువంటి సాధకబాధకాలు అన్నిటినీ చూసి వారే ప్రభుత్వ రంగంలో పరిశ్రమలను ఏర్పరచే విధానాన్ని మనం తీసుకుంటున్నాము. కాని ఏదో ప్రయివేటు రంగంలో బాగున్నటువంటి కొన్ని పరిశ్రమలను మాత్రమే మనం తీసుకుంటున్నామని ఈ ప్రభుత్వ ధ్యేయంగాని, ఈ పార్టీ ధ్యేయంగాని కాదు ఆ విధంగా మనం చూసినప్పుడు కావలసినటువంటి కొన్ని కొన్ని రంగాలను జాతీయం చేస్తున్నాము. అదే విధంగా కొన్ని పరిశ్రమలను ప్రత్యేకించి మనం ప్రయివేటు రంగానికి కూడా ఇవ్వడం జరుగుతోంది, మనం ఇండస్ట్రియల్ పాలసీలో మిక్స్‌డ్ ఎకానమీ నిర్ణయం చేసుకున్నప్పటికి కూడా ఏది ప్రభుత్వ రంగంలో ఉండాలి. ఏది ప్రయివేటు యాజమాన్యంలో ఉండాలి అనే విషయం గురించి మన ఇండస్ట్రియల్ పోలసీ మాత్రం చాల క్లియర్‌గా ఉన్నది. ఆ విషయంగా చూసి మనం కావలసిన పరిశ్రమలను అన్నిటినీ కూడా జాతీయం చేస్తున్నాం. కాని అన్ని పరిశ్రమలను జాతీయం చేయాలనేది చాలా సోషలిస్టు దేశాలలో చాల ఆలస్యంగా జరిగినటువంటిదే అనేది కూడా గమనించాలి. సోషలిజాన్ని మనం ధ్యేయంగా నిర్ణయించుకున్నంత మాత్రాన మొత్తంగా ప్రయివేటు యాజమాన్యాన్ని రద్దు చేస్తున్నామని. మొత్తంగా దేశాన్ని కమ్యూనిస్టు దేశంగా చేస్తున్నామనీ అనేది సరియైనది కాదు. మనం ఎంచుకున్నటువంటి డెమోక్రటిక్ సోషలిజంలో ముఖ్యంగా కావల్సినటువంటి ఈ ఉత్పత్తి సాధనాలలో ప్రాముఖ్యమైనటువంటివి ప్రత్యేకమైనటువంటివి మనం జాతీయం చేయడం జరుగుతుంది, ఆ విధానం చాలా సవ్యమైన విధానం. ఈ రోజున మనం అన్ని సాధనాలను జాతీయం చేయాలని కోరడం బాగానే ఉంది గాని అదే మాటలోనే మనం తిరిగి ఇక్కడ ఎప్పుడు మాట్లాడినా కూడా ప్రభుత్వ రంగంలో ఉన్నటువంటి ప్రతి పరిశ్రమ నష్టంగా నడుస్తూ ఉన్నదని, పరిశ్రమలను జాతీయం చేయడం తప్పుఅని చెప్పేవారిని చాలమందినికూడా మనంచూస్తున్నాము. కాబట్టి మనం ముఖ్యంగా కావలసిన యంత్రాంగాన్ని తయారుచేసుకోవాలి. ఈ యంత్రాగం అంతా తయారయే లోపు త్వరపడి మనం ఏదైనా ఒక స్టెప్ తీసుకునేటట్లయితే అది మనధ్యేయానికి విరుద్ధంగా ఉంటుంది. ప్రభుత్వరంగంలో వున్నవి అన్ని కూడా నష్టము వస్తున్నాయని ప్రజలు అనుకునేటట్లుమనం చేసినట్లయితే ఈ

రోజున మనం కోరుకునే కోరిక విఫలము అవుతుంది. కనుక త్వరపడి ఏమీ చేయకూడదు. ఇదే విషయంగా మనం ఇదివరకు కొన్ని ఎక్స్‌పరిమెంట్స్ చేయడం కొన్ని చోట్ల ఒకవిధమైన నష్టాన్ని పొందడం దాన్ని మళ్ళీ తిరిగి సరిచేసుకోడానికి ప్రయత్నం చేయడం గూడా జరిగింది. మనం వాటిని గురించి చూసినప్పుడు హోలుసేలుని జాతీయం చేయడం జరిగింది. జాతీయం చేయాలనేదే కాంగ్రెసు పార్టీ ధ్యేయం; ప్రభుత్వ ధ్యేయం కూడా. దానికి కావలసినటువంటి యంత్రాంగాన్ని ముందుగా మనం ఏర్పరచుకోలేక పోవడంవల్ల వచ్చినటువంటి ఫలితాలను మనం చూశాము. తిరిగి మరొకసారి వెనుకడుగు వేయవలసి వచ్చింది. ఆ విధంగా కాకుండా మనం ఉత్పత్తి సాధనాలు మనం పెంచుకోవాలంటే మనంకాలు బెట్టిన అనేక రంగాలు ఇంకా ఉన్నాయి. వాటన్నిటినీ కూడా ఇంపోర్టు సబ్సిట్యూట్‌గా గాని డిఫెన్సు విషయాలలోగాని, అనేక విషయాలలో మనం ఇంకా కావలసినంత పెట్టుబడిని ప్రభుత్వరంగంలో ఏర్పరచే పరిశ్రమలపైనే పెట్టవలసి ఉంది కూడా. అదే విధంగా ఈ రోజున ప్రయివేటు రంగంలో ఉన్నటువంటి కొన్ని ఉత్పత్తి సాధనాలను అవి పరిమితమైనటువంటి రంగంలో అయితే వాటిని మనం జాతీయం చేయడానికి కూడా వెనుతీసేది లేదు. అనేకమైనవి మనం జాతీయం చేశాము. బ్యాంకులను జాతీయం చేశాము. అవి ప్రయివేటు రంగంలో ఉన్నప్పటికి కూడా ఆ ఉత్పత్తి సాధనం మనకు అవసరం అని మనం గ్రహించినప్పుడు వాటిని మనం జాతీయం చేయడం జరిగింది. ఇన్సూరెన్సు కార్పొరేషనును జాతీయం చేశాము. ప్రతి ఒక్కదాన్ని జాతీయం చేయాలనేది పెట్టుకొంటే ఆ వున్న కాపిటల్‌ని యుటిలైజ్ చేసుకొనలేకుండా పోతామేమో. ప్రతి ఒక్క దాన్ని జాతీయం చేయవలసిన అవసరం లేదు. ఏవి అవసరమో వాటిని జాతీయం చేసుకొనడానికి ఆలోచన చేసుకొనవలసివుంటుంది. కాని ఉత్పత్తి సాధనాల పేరుతో మొత్తమంతా జాతీయం చేయాలనే విధానము సరియైనది కాదు. ఉత్పత్తి సాధనం అంటే భూమి కూడ వస్తుంది. దానిని కూడా జాతీయం చేయాలంటే ఒప్పుకొనడానికి సిద్ధముగా లేము. భూసంస్కరణల రూపంలో తీసుకురావడానికి సిద్ధముగా వున్నాము. భూమి అంతా జాతీయం చేయాలనే దృష్టి సరియైన విషయముగా నేను పరిగణించడం లేదు. సోషలిస్టు డెమక్రటిక్ విధానానికి వున్న పరిధులను తొలగించి భూమినుంచి రైతును పూర్తిగా తొలగించి జాతీయం చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి కాని, మా పార్టీకి గానీ లేదు. కొన్ని ఉత్పత్తి సాధనాలను ప్రైవేటు రంగములో వుంచాలి. వాటిని తీసుకొన్నామని పేరుకు చెప్పాలంటే చెప్పవచ్చు కాని మనము నిర్ణయించుకొన్న లక్ష్యాన్ని చేరకుండా పోయే ప్రమాదము వుంది. మనిషిని దోచుకొనే విధానము అన్నపుడు సహజముగా సోషలిజం అక్కర్లేదు. ఉత్పత్తి సాధనాలను జాతీయం చేయనక్కర్లేదు. వాటిని సరిచేసే అవకాశం వుంది. కావలసిన విధంగా అనేకమైన సంస్కరణలను తీసుకువస్తున్నాము. 20 పాయింట్ ప్రోగ్రామ్‌లో కూడ వెట్టిచాకిరీని రద్దు చేయడమనేది భాగంగా వుందనేది గమనించవలసివుంటుంది. మినిమం వేజెస్‌ని అమలు చేస్తున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొన్నపుడు మనిషి దోపిడీ చేసుకొనే ప్రసక్తి వుండదు. అటువంటి విధానానికి నేను పూర్తి వ్యతిరేకిని 1-00 p.m.

మనకు కావలసిన శాసనాలను చేసుకొంటున్నామనేది అందరికి తెలిసినదే. ఉపాధి ఆహారము, సాంఘిక భద్రత గురించి వారు చెప్పిన విషయాలను చూసినపుడు అమెరికా దేశములో కూడ అందరికి ఉపాధి కల్పించే విషయం లేదు. సాంఘిక భద్రత గురించి మన రాజ్యాంగములోని డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌లో పొందు పరచు కొనడం జరిగింది. డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌లో కాకుండా ఫండమెంటల్ రైట్స్‌లో చేర్చాలనే రిజల్యూషను పాస్ చేసినట్లయితే మనము దానికి సిద్ధముగా వున్నామా అనేది మరొకసారి ఆలోచించాలి. ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలనే ధ్యేయము గురించి ఎవరికీ ద్వంద్వాభిప్రాయం లేదు. ప్రతి ఒక్కరికి గ్యారంటీ యిచ్చే పరిస్థితిలో లేము. ఈనాడు మన ప్రభుత్వం అందరికి ఉపాధి సమకూర్చే పరిస్థితిలేదు. కల్పించడానికి ప్రయత్నం జరుగుతున్నదనేది గమనించాలి. పరిశ్రమలను జాతీయం చేయడంద్వారా ఎకనామిక్ యాక్టివిటి దృష్టిలోకి తీసుకొనడమే కాకుండా ఎంప్లాయి మెంటు పొటెన్షియల్‌ని పెంచడము. వెనుకపడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడ మనేది ప్రాధాన్యముగా పెట్టుకొనడం జరిగింది. ఈ విధంగా ఉపాధిని కల్పించ డానికి ప్రయత్నం జరుగుతున్నది. సాంఘిక భద్రత గురించి ఆలోచించినపుడు ఓల్డు ఏజ్ పెన్షన్స్ మొదలైన కార్యక్రమాలను తీసుకొంటున్నాము. సాంఘి కంగా వెనుకబడిన వర్గాలకు, బలహీన వర్గాలకు సాంఘిక భద్రత సమకూర్చ డానికి కార్పొరేషన్లను పెడుతూ అనేక స్కీములను చేపట్టడం జరుగు తున్నది. కనుక దానికి ప్రత్యేకమైన తీర్మానము ఇక్కడ అవసరం లేదు. ఈ రిజల్యూషను లేకుండానే ప్రభుత్వము శాయశక్తులా కృషి చేస్తున్నది. ఆహారమును ప్రతివారికి యిప్పించే ప్రయత్నము లేకపోయినా అందరికి సరిపడినంత సరఫరా చేసే ప్రయత్నము చేస్తున్నది. ఊరికే సరఫరా చేయాలని కూడ ఇక్కడ వ్రాయడం జరగలేదు. ఏమరుపాటు లేకుండా కావలసిన చోట ఆహార ధాన్యాలను సరఫరా చేస్తున్న విషయాన్ని మనము చూస్తున్నాము. 20 పాయింట్ ప్రోగ్రామ్ క్రింద నిత్య జీవితావసర వస్తువుల సరఫరా, ధరలు తగ్గించే కార్యక్రమాలను అమలు జరుపుతున్నది. ఉపాధి, ఆహారము, సాంఘిక భద్రతలను సమకూర్చడములో జరిగే ప్రయత్నములో లోపము లేదనేది గమ నించినపుడు వాటిని ఒక హక్కుగా ఏర్పాటు చేసే విధానానికి మనము సిద్ధముగా లేమనేది గమనించాలి. ఉత్పత్తి సాధనాలలో ప్రైవేటు యాజమాన్యాన్ని రద్దు చేయాలనే పాలసీకి వ్యతిరేకత లేదు. అటువైపుకే పయనిస్తున్నాం. పెద్ద పెద్ద ఉత్పత్తి సాధనాలను జాతీయం చేయడం, వాటిని ప్రభుత్వ రంగములో ఏర్పాటు చేయడం జరుగుతున్నది. వాటిని దృష్టిలో పెట్టుకొన్నపుడు ఈ రిజ ల్యూషన్ అవసరం లేదని చెబుతూ రావుగారు దీనిని విత్‌డ్రా చేసుకొంటే బాగుం టుందని మనవి చేస్తున్నాను

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ పి. వి. రమణ :—అధ్యక్షా, సి. వి. కె రావుగారు తెచ్చిన తీర్మానము యొక్క స్పిరిట్‌కి సంబంధించినంతవరకు ఎవ్వరూ కాదనలేరు. వారు మేధావులు. మార్క్సు సిద్ధాంతము నుంచి వచ్చిన ఎసెన్స్‌ని ఒక తీర్మానముగా తీసుకువచ్చి పెట్టారనుకొంటున్నాను. స్పిరిట్‌కి సంబంధించినంతవరకు వారితో విభేదించ

వలసిన అవసరం లేదు. ఇది ఎక్కడ సాధ్యమవుతుందన్నపుడు వారికి తెలియనిది కాదు. సోషలిస్టు వ్యవస్థలో మాత్రమే సాధ్యమయ్యేది కాని మరొకచోటకాదు. పూర్వము నుంచి వున్న చరిత్రను చూసినపుడు నియంతలు కూడ సోషలిజం గూర్చి చెప్పారని తెలుస్తుంది. హిట్లర్ కూడ తాను సోషలిస్టుని అన్నాడు. ఆధ్యాత్మిక చింతన వున్న థియొసాఫికల్ సొసైటీవారు కూడ థియొసాఫికల్ సోషలిజం అని అన్నారు. జిడ్డు కృష్ణమూర్తిగారు థియొసాఫికల్ సోషలిజం గురించి పుస్తకము వ్రాశారు. 1952 కి పూర్వము సోషలిజాన్ని మనము అంగీకరించే స్థితిలో లేము. ఆవడి కాంగ్రెసు నుంచి కాలానుగుణ్యముగా సోషలిజాన్ని అంగీకరించి డెమొక్రటిక్ సోషలిజమును అమలు చేసుకోవాలనే నిర్ణయానికి రావడం జరిగింది. డెమక్రటిక్ సోషలిజం నిర్వచనంపైన శాస్త్రజ్ఞులు చెప్పేదానికి మనము తీసుకొనే అర్థానికి స్పష్టమైన భేదము వున్నది. ఈ స్టేజి నుంచి చాల ముందుకు వెడితే తప్ప శాస్త్రజ్ఞులు చెప్పే సోషలిజాన్ని చేరలేము. దానిని చేరడం అనేది అంత తేలిక కాదు. ముఖ్యముగా ఉత్పత్తి సాధనాలన్ని ప్రజల పరం కావాలి. అంటే ప్రభుత్వ పరం కావాలి. ఈనాడు దేశములో వున్న సాంఘిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొన్నపుడు వెంటనే ఇది సాధ్యమయ్యే పనేనా, చేయగలుగుతామా అనేది ఆలోచించాలని కోరుతున్నాను.

మన ప్రక్క దేశాలు-బంగ్లా దేశం తీసుకుంటే అక్కడ సోషలిజం అమలు జరగడం లేదు. ప్రగతి శీల అభివృద్ధి కార్యక్రమాలు తీసుకుంటే అక్కడ వచ్చిన పరిస్థితులు మనకు తెలియనివి కావు. మార్క్సిస్ట్ అధికారంలోకి వచ్చిన చిలి దేశం తీసుకుంటే అక్కడ కూడా మూడు నాలుగు సంవత్సరాల్లో ప్రభుత్వాన్ని పడగొట్టిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇది తప్పుడు సిద్ధాంతం అని నేను అనడం లేదు. దేశంలోని సాంఘిక, ఆర్థిక పరిస్థితులను. ప్రజలలో వుండే రాజకీయ చైతన్యం దృష్టిలో పెట్టుకోకుండా ఏ రకమైన మార్పు తీసుకువచ్చినా, త్రిప్పి కొట్టే పరిస్థితులు ఎదురవుతున్నాయి. తొందరగా మార్పులు తెచ్చే పద్ధతి కష్టంగా వుంటుంది. సిద్ధాంత రీత్యా మనం అంగీకరించినా దేశంలో వున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని క్రమక్రమంగా మార్పు చేయవలసిన అవసరంవుంది. ప్రైవేట్ ఓనర్‌షిప్ ఆఫ్ ది మీన్స్ ఆఫ్ ప్రొడక్షన్ షుడ్ బి ఎబాలిష్డ్...అని తీర్మానంగా పాస్ చేస్తే అది సాధ్యమయ్యేది కాదు. ఈనాడు దేశంలో ప్రొడక్షన్స్‌లో కొన్నిటిని జాతీయం చేస్తేనే వచ్చిన ఇబ్బందులు అందరకూ తెలును మనం ఎదుర్కొంటున్న సమస్యలు అనేకం వుంటున్నాయి. మొత్తం ఉత్పత్తి సాధనాలన్నింటిని జాతీయం చేస్తే, ప్రజల పరం చేయాలంటే అది వెంటనే సాధ్యం అయ్యేది కాదు. మన తరువాత తరం వారు కూడా చూడగలిగే పరిస్థితి వుండదేమోననుకుంటున్నాను. ప్రజలు చైతన్యవంతులు అయితే తప్ప అది సాధ్యం కాదు. 1962లో భూసంస్కరణలు తీసుకువచ్చాము. మళ్ళా ఇప్పుడు తీసుకువచ్చాము. ఆ నాడు తెచ్చిన సంస్కరణలకు, ఇప్పుడు తెచ్చిన వాటికి తేడావుంది. అయినా ఇది ఇంతటితో ఆగుతుందా అంటే ఆగేది కాదు. ఈ సంస్కరణలు లేకుండానే భూములను నేషనలైజ్ చేస్తామని చెబితే ఎలా సాధ్యం అవుతుంది. అది మంచిదే అయినా ప్రజలు చైతన్యవంతులు అయితే కాని వారు అంగీకరించే స్థితిలో వుండరు. ఈనాడు 1-30 p.m.

ప్రజా చైతన్యాన్ని. ఈనాటి పరిశ్రమలను దృష్టిలో పెట్టుకొని ఏవి జాతీయం చేయాలనుకున్నప్పుడు హెవీ ఇండస్ట్రీస్‌ను జాతీయం చేయడం జరుగుతున్నది. సోషలిస్టు ధ్యేయాన్ని దృష్టిలో పెట్టుకొని క్రమక్రమంగా చేయాలి. అందువల్ల స్టెప్ బై స్టెప్ వెళ్ళడం జరుగుతున్నది. ఎక్స్‌ప్లాయిటేషన్ ఆఫ్ మ్యాన్ బై మ్యాన్ అన్నప్పుడు ఒక మనిషి శక్తిని మరో మనిషి దోచుకోకుండా వుండాల్సిందే. దానిని ఎవరూ కాదనటం లేదు. పూర్వం ఋషీశ్వరుల కాలం నుండి కూడా సర్వేజనా; సుఖనోభవంతు అని చెబుతున్నారు. కాని అది సాధ్యమా ? రిక్షా తొక్కేవాడి నుండి ఇంట్లో పనిచేసేవాడి నుండి పై వాడివరకూ అందరనూ సమాన స్థితికి తేగలమా ? ఒక మనిషి ఇంకో మనిషిని దోచుకోకుండా వుండాలంటే అది ఈ దేశంలోనే కాదు, సోషలిస్టిక్ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన చోటకూడా సాధ్యం కాలేదు. 1977 లో రష్యా విప్లవం వచ్చిన తరువాత కూడా కమ్యూనిస్ట్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కూడా 1930 లో నిరుద్యోగాన్ని రూపుమాపడం సాధ్యమయింది. అధ్యక్షా, సి. వి. కె. రావుగారు ఇక్కడలేరు. వారు సమాధానం ఇవ్వాలి కదా.

**Mr. Deputy Speaker :—He has taken my permission.**

